DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, జనవరి 24, 2026

## భద్రాద్రిలో రామదాసు జయంతి ఉత్సవాల సందడి

- ఘనంగా ప్రారంభమైన 393వ వాగ్గేయకార ఉత్సవాలు
- కీర్తనలతో పులకించిన చిత్రకూట మండపం
- 27వ తేదీ వరకు ఆధ్యాత్మిక, సంగీత కార్యక్రమాలు



4 లో



## శ్రీరామనవమి నాటికి 'గిరి మాల్' సిద్ధం కావాలి

- అత్యాధునిక హంగులతో నిర్మాణం చేపట్టాలి
- గిరిజన ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ సౌకర్యం
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశం

9 లో





# రైతన్న వరిగోస!

### ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన అన్నదాత

### పడిపోయిన వరి ధాన్యం దిగుబడి

- చేసిన కష్టం మట్టి పాలు
- ఎకరాకు 20 బస్తాలు మాత్రమే
- కనీస పెట్టుబడులు రాక రైతన్నల అవస్థలు
- కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయం
- అకాల వర్షాలు యూరియా కొరతే దిగుబడి తగ్గడానికి కారణం
- ప్రభుత్వం బోనస్ డబ్బులు 500 కొంతమేర ఊరట
- రబీ సీజన్లో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చూడాలి
- ప్రభుత్వానికి అన్నదాతల వేడుకలు

2 లో

వర్షాకాలం ఖరీఫ్ సీజన్లో అన్నదాతలు ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలయ్యారు. ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం దిగుబడి ఊహించని రీతిలో పడిపోవడంతో రైతాంగం తల పట్టుకున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. వరి సాగుకు చేసిన అప్పులు అలాగే ఉన్నాయని వడ్డీలకు వడ్డీలు కట్టలేక నష్టపోతున్నామని రైతులు పేర్కొంటున్నారు. యూరియా కొరత అకాల వర్షాల కారణంగా వరి దిగుబడి అధిక స్థాయిలో తగ్గిపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్నారు. ఆరుగాల మించి పండించిన పంట వాతావరణ పరిస్థితులకు అకాల వర్షాలకు కొంతమేర నష్టపోగా సకాలంలో యూరియా వేయకపోవడంతో దిగుబడి సాధించడంలో సఫలీకృతులు కాలేకపోయారు. ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో



11 లో

'అరైవ్ అలైవ్' కేవలం కార్యక్రమం కాదు..

## ప్రాణ రక్షణ ఉద్యమం

- మ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు
- హెల్మెట్, లైసెన్స్ తప్పనిసరి – యువత అతివేగానికి దూరంగా ఉండాలి-ఎంబీఏ సంఘం వెంకట పుల్లయ్య
- అతివేగం, మద్యం, మత్తుపదార్థాలకు చెక్ పెట్టాలి -ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు , పట్టణ ఎస్సై సతీష్

## మేము సైతం

- మునిసిపాలిటీ బరిలోకి దిగనున్న మాజీ ఎంపీపీ
- ఎంపీపీ పదవీకాలంలో చేసిన సేవలు, ప్రజల్లో గుర్తింపు
- తెలంగాణ ఉద్యమం, ములుగు జిల్లా సాధనలో వారు కీలకం
- గండ్రకోట సుధీర్ సేవా ట్రస్ట్ పేరుతో సామాజిక కార్యక్రమాలు
- ములుగు జిల్లా కేంద్రంలో 7 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- ములుగు మండలంలో రోడ్లు, సైడ్ డ్రైన్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారం
- టిఆర్ఎస్ పార్టీ తమకే టికెట్ కేటాయిస్తుందని ధీమా...
- టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుదీర్ యాదవ్

12 లో





### గోదావరిఖని సమ్మక్కసారలమ్మ జాతర రెండో మేడారంగా

## తీర్చిదిద్దాము

- 8 కోట్ల రూపాయలు వ్యయంతో భక్తులకు పూర్తి సౌకర్యార్థం శాశ్వత నిర్మాణం చేపట్టాం
- మరో నాలుగు సమ్మక్క సారలమ్మ జాతరలను సుందరంగా తీర్చిదిద్దాం
- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా అన్ని డిపార్ట్మెంట్లను అప్రమత్తం చేశాం
- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్
- పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

4 లో



# రైతన్న వరిగోస!

వర్షాకాలం ఖరీఫ్ సీజన్లో అన్నదాతలు ఆర్థికంగా తీవ్ర నష్టాల పాలయ్యారు. ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం దిగుబడి ఊహించని రీతిలో పడిపోవడంతో రైతాంగం తల పట్టుకున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి తీవ్రంగా నష్టపోయామని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. వరి సాగుకు చేసిన అప్పులు అలాగే ఉన్నాయని వడ్డీలకు వడ్డీలు కట్టలేక నష్ట పోతున్నామని రైతులు పేర్కొంటున్నారు. యూరియా కొరత అకాల వర్షాల కారణంగా వరి దిగుబడి అధిక స్థాయిలో తగ్గిపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్నారు. ఆరుగాల మించి పండించిన పంట వాతావరణ పరిస్థితులకు అకాల వర్షాలకు కొంతమేర నష్టపోగా సకాలంలో యూరియా వేయకపోవడంతో దిగుబడి సాధించడంలో సఫలీకృతులు కాలేకపోయారు. ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో

- చేసిన కష్టం మట్టి పాలు
- ఎకరాకు 20 బస్తాలు మాత్రమే
- కనీస పెట్టుబడులు రాక రైతన్నల అవస్థలు
- కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయం
- అకాల వర్షాలు యూరియా కొరతే దిగుబడి తగ్గడానికి కారణం
- ప్రభుత్వం బోనస్ డబ్బులు 500 కొంతమేర ఊరట
- రబీ సీజన్లో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చూడాలి
- ప్రభుత్వానికి అన్నదాతల వేడుకలు



## పడిపోయిన వరి ధాన్యం దిగుబడి

యూరియా కొరత అకాల వర్షాల కారణంగా వరి దిగుబడి అధిక స్థాయిలో తగ్గిపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్నారు. కనీస పెట్టుబడులు సైతం రాకపోవడంతో వారు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఆరుగాల మించి పండించిన పంట వాతావరణ పరిస్థితులకు అకాల వర్షాలకు కొంతమేర నష్టపోగా సకాలంలో యూరియా వేయకపోవడంతో దిగుబడి సాధించడంలో సఫలీకృతులు కాలేకపోయారు. సొంత భూమి కలిగి ఉండి వరి సాగు చేసిన రైతులు సైతం కనీస పెట్టుబడులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయం చేయడానికి వారు ముందుకు రావడానికి సుముఖత వ్యక్తం చేయడం లేదు. ఇలాగే నష్టాలు వస్తే వ్యవసాయం చేయడం కష్టమని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎకరాకు కనీస పెట్టుబడి రూ. 40,000 అవుతుండడంతో దిగుబడి తగ్గిపోవడంతో ఒక్కొక్క రైతు ఎకరాకు 10 వేల నుండి నుండి 20,000 రూపాయల వరకు నష్టపోయారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన జలాశయాలైన రామప్ప, లక్నవరం మారేడు గుండా, మల్లూరు ప్రాజెక్టు తదితర చెరువులు కుంటల కింద వేలాది ఎకరాల్లో రైతులు వరి ధాన్యం సాగు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి బోనస్ ప్రకటించడంతో నూటికి 90% రైతులు సన్న వంగడాలను సాగు చేశారు. ఈ నేపథ్యంలో ఈ ఖరీఫ్ సీజన్లో ఏమి పాలు పోసుకునే సమయంలో అకాల వర్షాలు కురవడం కారణంగా అధిక మొత్తంలో ధాన్యం తాలు పోయింది. కొంత దాన్యం మచ్చ రావడం కూడా జరిగింది.

## అధికంగా స్ప్రే చేసిన పురుగు మందులు

వరి నారు పోసిన దశ నుండి వరి ధాన్యం నూర్పిడి చేసే దశ వరకు చీడపీడలు ఆశిస్తూ ఉండడంతో రైతులు ఖరీఫ్ సీజన్లో గతంలో ఎన్నడు లేని విధంగా పురుగు మందులు స్ప్రే చేయడం జరిగింది. ఈ సీజన్లో డ్యూటీ ఎక్కడ ఉండడంతో రైతులు ఒక్కొక్క బస్తాకు 100 నుండి 200 వరకు అధికంగా చెల్లించి కొనుగోలు చేసిన నష్టపోయారు. అలాగే ఎరువులు పురుగుమందుల ధరలు విపరీతంగా పెరగడంతో రైతాంగం నష్టాల బాటలో కురుకుపోయారు. పురుగు మందులు కొట్టడంలో రైతులు అలిసిపోయారు. ఎరువుల కొరత పురుగు మందుల కారణంగా రైతాంగం ఖరీఫ్ సీజన్లో ఊహించిన రీతిలో నష్టా పోయారు.

## కొనుగోలు కేంద్రాల్లో ఆగని ధాన్యం

ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం దిగుబడి తగ్గిపోవడంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఈసారి కొనుగోలు వేగవంతంగా జరిగాయి. కేంద్రాల నిర్వహకులు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కాంటావేసి లారీలలో రైస్ మిల్లులకు తరలించారు. గన్ని సంచుల కొరత, హమాలీల కొరత గాని లారీల కొరత గాని ఈ సంవత్సరం లేకపోవడంతో రైతన్నంతోపాటు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## నష్టాల పాలైన కౌలు రైతులు చేసిన కష్టం మట్టి పాలు ఎకరాకు రూ. 30 వేల నష్టం

ఖరీఫ్ సీజన్లో కౌలు రైతులు తీవ్ర నష్టాల పాలయ్యారు చేసిన కష్టం మట్టి ఆలవడమే గాక ఆర్థికంగా నష్టపోయి అప్పులపాలైనట్లు ఆవేదన చెందుతున్నారు. ములుగు జిల్లాలో ప్రధాన జలవనరులైన రామప్ప, లక్నవరం, మల్లూరు ప్రాజెక్టు, మారేడుగొండ చెరువులతో పాటు కుంటల కింద భూమి లేని రైతులు కౌలుకు తీసుకొని వరి సాగు చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో అకాల వర్షాలు కురవడం ఒక కారణం కాగా సకాలంలో యూరియా వేయకపోవడంతో పంట దిగుబడి తీవ్రంగా పడిపోయింది. ఒక్కొక్క రైతు ఎకరాకు 15000 నుండి 20వేల వరకు కౌలు చెల్లిస్తున్నారు. అలాగే పెట్టుబడి ఎకరాకు 30 నుండి 40 వేల వరకు ఖర్చు చేశారు. పంట దిగుబడి రాకపోవడంతో కౌలు రైతులు నష్టపోయి తల పట్టు కూర్చున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఆరుగాలం శ్రమించి కష్టపడిన తమకు చేసిన కష్టానికి ఫలితం రాకపోగా నష్టపోయామని రైతులు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే సన్నధాన్యానికి బోనస్ రూపాయలు 500 కొంతమేర తమకు లాభం చేకూర్చినప్పటికీ ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ కింద తమకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.



# జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిన అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్

**పెద్దపల్లి జిల్లా, డి డి 09 వార్త జనవరి 23**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గం తాహా శీ ల్దార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థుల చేత జాతీయ ఓటర్ దినోత్సవం ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తా వద్ద ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు కూడా ఓటు హక్కు వినియోగించుకోవడం వారి హక్కు అని కావున ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని,




ఓటర్లతో ప్రతిజ్ఞ భారతదేశ పౌరులమైన మేము, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామనీ, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ విద్యార్థిని, విద్యార్థుల చేత, గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని, ఓటు హక్కు మన ఆయుధం, ఓటు హక్కు వినియోగించుకోవడం మన హక్కు అనే నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అంతర్గాం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ ప్రతిజ్ఞ చేయించి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తహశీ ల్దార్ మల్యాల తిరుపతి, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఎ. సుమలత, గిరిధ వార్లు సడెంక శ్రీమాన్, సెర్వేర్ లలిత, ఎం పి ఎస్ ఒ మల్లెపెల్లి శైలజ, ఆపరేటర్ పులి సతీష్, జి.వేణు, జి పి ఒ, జి పి ఒ జిల్లా అధ్యక్షులు మర్రి శంకర్ స్వామి, వివిధ గ్రామాల జి పి ఒ లు న్యాతారి వినోద, బి. పుష్పలత, పి. రాజకుమార్, ఎన్. శ్రీనివాస్, కె. పోచం, జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శంకర్, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ శోభ, పాఠశాల అధ్యాపకులు , విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

**డిడి9వార్త / రామగుండం జనవరి 24:**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా గోదావరిఖని గాంధీ నగర్ సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు మాట్లాడుతూ... నారా లోకేష్ బాబు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ , లోకేష్ బాబు మరెన్నో సేవలందిస్తున్నారన్నారు. నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో పవన్ కళ్యాణ్ నరేంద్ర మోడీ కూటమి ప్రభుత్వం కొండగట్టు ఆంజనేయ స్వామికి 36 కోట్ల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలంగాణ ప్రజలందరము కూడా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈరోజు నారా లోకేష్ బాబుపుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా కొండగట్టు ఆంజనేయ స్వామిని పూజలతో సత్కరించుకుంటున్నందుకు మేమంతా కూడా ఘనంగా వారిని అభినందిస్తున్నాము.ఈ కార్యక్రమంలో రామగుండం తెలుగుదేశం పార్టీ కే నిమ్మకాయలు ఏడుకొండలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి, సింగరేణి కాలరీస్



లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, ముదిగంటి దామోదర్ రెడ్డి పెద్దపల్లి టిఎన్టియుసి అధ్యక్షుడు, పెగడపల్లి రాజనర్సు కార్పొరేషన్ అధ్యక్షుడు, గుండబోయిన ఓదేలు తెలుగుదేశం పార్టీ పాలకుర్తి మండల ప్రెసిడెంట్, బెక్కం వీరేందర్ టీ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, కూసి నర్మదా తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర మహిళా నాయకురాలు, కళావతి రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి, చిట్యాల అశ్విని రాష్ట్ర మహిళా మాజీ కార్యదర్శి, సల్ల రవీందర్ టిఎన్టియుసి మాజీ రాష్ట్ర నాయకులు, రామగిరి రాజేశ్వరి తెలుగుదేశం పార్టీ కార్పొరేషన్ మాజీ ఎస్సీ సెల్ కార్యదర్శి. మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి

# కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..

- **ఇందిరమ్మ ఇంటి భూమిపూజలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు..**
- **6 లక్షల వ్యయంతో చేపట్టనున్న రహదారి పనులకు శంకుస్థాపన..**

**మణుగూరు. జనవరి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పాత మణుగూరు లోని కొత్త కొండాపురం(శివాలయం) గ్రామంలో శ్రీమతి పిచ్చెట్టి.అశ్విని కి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పేదలకు సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అనంతరం జరిగిన మరో కార్యక్రమంలో పాత మణుగూరు లోని శివాలయం వద్ద సుమారు 6 లక్షల వ్యయంతో నిర్మించబోయే గ్రావెల్ రోడ్డు పనులకు శుక్రవారం నాడు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..మణుగూరు పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్దే తమ ప్రధాన లక్ష్యమని,ప్రజలకు సౌకర్యవంతమైన రహదారి వసతులు కల్పించడమే



ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, IVN. ప్రసాద్ (ఏ ఈ), బిటి రామారావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ సైదులు, మైనారిటీ అధ్యక్షులు ఎమ్ డి. రహీమ్ పాషా, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, సీనియర్ నాయకులు పాలమూరి.రాజు, దొబ్బల వెంకటప్పయ్య, గణేష్ రెడ్డి, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, మాదాడి రాజేష్, పాతూరి వెంకన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన సర్పంచ్ బొమ్మ కంటి వంశవతి రమేష్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండలంలోని, లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన పసుల రామ్ చందర్ ఇటీవల హనుమకొండలో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అది తెలుసుకున్న సర్పంచ్ బొమ్మకంటి వంశావతిరమేష్ తక్షణమే హాస్పిటల్ కి చేరుకొని గాయపడ్డ వ్యక్తికి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకి సూచనలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా




తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# మైనారిటీ కాలేజీలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం: ప్రిన్సిపల్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో డోర్నకల్ జనవరి 23:**

డోర్నకల్ మండలంలో ఉన్న మైనారిటీ వోకేషనల్ కాలేజ్ అడ్మిషన్ల 2026 27 సం.రాని కి గాను దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపల్ దాసరి స్వప్న ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం ఒకేషనల్ కాలేజీలో 100% ఉత్తీర్ణత సాధించి, క్రమశిక్షణ విద్య క్రీడారంగంలో మహబూబాబాద్ జిల్లాలోని ప్రథమ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు www. tgmreistelnagana.cgg.gov.in వెబ్సైట్లో సంప్రదించాలన్నారు.




# సమ్మక్క సారక్క జాతరను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

- **ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు**
- **పూజారులతో కలసి నృత్యం చేసిన రాములు నాయక్**

**డిడి9 వార్త జనవరి23 ఖమ్మం బ్యూరో(కారేపల్లి):**

మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామం నందు నిర్వహించిన సమ్మక్క సారక్క జాతరను వైరా మాజీ శాసనసభ్యులు లావుడియారాములు నాయక్ ప్రారంభించారు . పూజారులు ఘనంగా మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం పూజారులతో కలసి కోయ నృత్యం చేశారు. వైరా నియోజకవర్గ ప్రజలు నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆ వనదేవతలను గద్దెల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ముందుగా సీనియర్ నాయకులు ఆడప పుల్లారావు నివాసంలో తేనేటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు భూక్యా పద్మా, ఈసాల అలివేలు మంగ, మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ లు కురసం సత్యనారాయణ, భూక్యా సైదా, నాయకులు అజ్మీర వీరన్న, భూక్య రాంకిషోర్, వాంకుడోత్ విజయ్, ఈదర కోటేశ్వరరావు, కాటేపల్లి నవీన్ ల్, ఈదర చలపతి, చాందిని, భూక్యా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి: ఎమ్మార్వో

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం)జనవరి 23.**

బయ్యారం మండల కేంద్రంలోని జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞను మండల తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో చేయించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ నా దేశం నా ఓటు అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడానికి కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్ర చారి,ఆర్ఐలు సందీప్,ఉపేందర్,బిఎల్ఓ లు,జిపిఓలు,కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం,విద్యారిని విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# పెట్రోల్ బంకులను తనిఖీ చేసిన అధికారులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

23.01.2026 రోజున ఉమ్మడి భూపాలపల్లి లీగల్ మెట్రాలజీ అధికారి ఇ.శ్రీలత ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని మేడివాగు చేపల దుకాణాలు,పస్రా గ్రామంలోని చికెన్ దుకాణాలు,మాంసం దుకాణాలు,మరియు జవహర్ నగర్, పస్రా పెట్రోల్ బంకులను తనిఖీలు చేయడం జరిగింది.ఈ తనిఖీలలో నిబంధనల ప్రకారం తూనికలు,కొలతలు సరిగా లేని కాంటాలను,తూకం పౌన్ బాట్లను సీజ్ చేసి, 5 కేసులు బుక్ చేసి ఫైన్ వేయడం జరిగింది.మేడారం జాతర సందర్భంగా భక్తులకు సరియైన తూకం వేసి అమ్మకాలు జరుపుకోవాలని అన్నారు.నిబంధనలు పాటించని, తూనికలు కొలతల పరికరాలను రెన్యువల్ చేయించని దుకాణాలను తనిఖీ చేసి రెన్యువల్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తూనికలు కొలతల టెక్నికల్ అసిస్టెంట్ హఫీజ్, సిబ్బంది పాషా,శివకుమార్, సలీం మరియు ఉమ్మడి భూపాలపల్లి వినియోగదారుల సమాఖ్య అధ్యక్షుడు చల్లగురుగుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# దావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర రాష్ట్రంలోనే రెండో మేడారం గా తీర్చిదిద్దాము

- **8 కోట్ల రూపాయలు వ్యయంతో భక్తులకు పూర్తి సౌకర్యార్థం శాశ్వత నిర్మాణం చేపట్టాం.**
- **మరో నాలుగు సమ్మక్క సారలమ్మ జాతరలను సుందరంగా తీర్చిదిద్దాం.**
- **భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా అన్ని డిపార్ట్మెంట్లను అప్రమత్తం చేశాం.**
- **రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్.**
- **పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.**



**డిడి9వార్త / రామగుండం జనవరి 24:**

ఈనెల 28 నుండి 31 వరకు గోదావరిఖని సమీప గోదావరిఖని వద్ద రెండవ మేడారం జాతరగా పిలవబడే సమ్మక్క సారలమ్మ జాతరకు ఎనిమిది కోట్ల రూపాయల వ్యయంతో పూర్తి సౌకర్యాలు కల్పించామని రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఠాకూర్ మక్కాన్సింగ్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు శుక్రవారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో వీరు పాల్గొని మాట్లాడుతూ దాదాపు 8 నుండి 10 లక్షల వరకు భక్తుల సౌకర్యార్థం కోసం పూర్తిస్థాయిలో ఏ డిపార్ట్మెంట్ లో కూడా ఎలాంటి లోపాలు రాకుండా జాగ్రత్తలు చేపట్టి ఏర్పాటు చేశామని అన్నారు.ఈ జాతరను మరో మేడారం జాతరగా పెద్దపెల్లి జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పేరు ప్రతిష్టలు వచ్చేలా ఏర్పాటు చేశామన్నారు గతంలో ఏదో నామ మాత్రంగా ఏర్పాటు చేసి మమ అనిపించారని ఈసారి అలా కాకుండా శాశ్వత ప్రాతిపదికరణ ఈ ఏర్పాట్లు అన్ని సింగరేణి యాజమాన్యం ,ఎన్ టి పి సి, రామగుండం కార్పొరేషన్ ల వాటాలతో రాష్ట్ర ప్రభుత్వ వాటాతో కలిపి ఈ నిర్మాణ పనులు పూర్తి చేశామన్నారు మేడారం జాతరకు రెండు వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఇచ్చిందని అందులో మాకు కొంత ఇచ్చిన ఈ రామగుండం సమ్మక్క సారలమ్మ జాతరను మరో రామోజీ ఫిలిం సిటీ కంటే అన్ని హంగులతో నిర్మాణం చేపట్టే వారి మని భవిష్యత్తులో అలా చేసి ఇదొక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని శాసనసభ్యులు హర్షధ్వనాల మధ్య వెల్లడించారు గోదావరిఖని, గోలివాడ, తక్కల్లపల్లి ,వేమునూరు, అంతర్గాం ,పరిధిలో ఉండే జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలో కూడా అన్ని ఏర్పాట్లు చేసి పకడ్బందీగా భక్తుల సౌకర్యార్థం కోసం అన్ని సదుపాయాలు కల్పించామన్నారు గోలి వాడ జాతరకు మూడు కోట్ల రూపాయలతో పూర్తి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు గోదావరిఖని జాతరకు సింగరేణి, ఎన్టీపీసీ రామగుండం కార్పొరేషన్ తన వాటాలను కేటాయించగా అంతర్గాం గోలి వాడ లాంటి జాతర్లకు కేశవరం సిమెంట్ కర్మాగారం, ప్రభుత్వాన్ని నుంచి నిధులను సమకూర్చి ఏర్పాటు చేశామని అన్నారు పూర్తి ఏర్పాట్ల మధ్య ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ సిబ్బంది తో శాంతి భద్రతలను ట్రాఫిక్ నిబంధనలను పూర్తి చేశామని అలాగే త్రాగునీరు సూచి శుభ్రత చౌరశాలలు స్నానవాటికలు అన్ని కూడా పూర్తి చేసామన్నారు పూర్తిస్థాయి సిబ్బందిని ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అన్నారు మేడారం జాతరకు ఈ జిల్లా నుండి కొంత సిబ్బందిని పంపించాలని ఆదేశాలు వచ్చిన వాటిని అక్కడికి పంపించకుండా వారందరినీ కూడా ఇక్కడే పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నామని కూడా తెలిపారు విలేకరుల సమావేశం కు ముందు జాతర ప్రధాన గేటు ముందు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఠాకూర్ మక్కాన్సింగ్ జిల్లా అదనపు కలెక్టర్ ఇన్చార్జి కమిషనర్ జె అరుణశ్రీ ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి లలిత్ కుమార్ జాతర కమిటీ చైర్మన్ ఒకసారి పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కాంతారావు పట్టణ ప్రముఖులు జాతర కమిటీ పలు కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో రామదాసు జయంతి ఉత్సవాల సందడి

- **ఘనంగా ప్రారంభమైన 393వ వాగ్గేయకార ఉత్సవాలు**
- **కీర్తనలతో పులకించిన చిత్రకూట మండపం**
- **27వ తేదీ వరకు ఆధ్యాత్మిక, సంగీత కార్యక్రమాలు**

**భద్రాచలం, జనవరి 23 ( డిడి9 వార్త )**

ప్రముఖ వాగ్గేయకారుడు, శ్రీరామ భక్తాగ్రేసరడు కంచెర్ల గోపన్న (భక్త రామదాసు) 393వ జయంతి వాగ్గేయకార ఉత్సవాలు భద్రాద్రి క్షేత్రంలో శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. స్థానిక శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లోని చిత్రకూట మండపంలో ఆలయ అధికారులు, అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ఈ వేడుకలను ప్రారంభించారు.

**కీర్తనల అర్చన.. భక్తి పారవశ్యం**

"పలుకే బంగారమాయెనా కోదండ పాణి...", "అదిగో భద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి..", "తక్కువేమి మనకు రాముడు ఒక్కడుండు వరకు.." అంటూ రామదాసు రచించిన అమర కీర్తనలు ఆలయ ప్రాంగణంలో మారుమోగుతున్నాయి. భక్త రామదాసు తన కీర్తనలతో రామయ్యను అర్చించిన తీరును స్మరించుకుంటూ, కళాకారులు ఆలపించిన సంకీర్తనలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి.

**ఐదు రోజుల పాటు ఘనంగా వేడుకలు**

ఈ వాగ్గేయకార ఉత్సవాలు జనవరి 23 నుండి 27వ తేదీ వరకు ఐదు రోజుల పాటు వైభవంగా సాగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రామదాసు కీర్తనలతో పాటు త్యాగరాజు, అన్నమాచార్య సంకీర్తనలను ప్రముఖ గాయకులు, వాగ్గేయకారులు ఆలపించనున్నారు. సంగీత, సాహిత్య, సాంస్కృతిక సమ్మేళనంగా ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో దామోదర్ రావు తెలిపారు. ఈ ఐదు రోజుల పాటు జరిగే ప్రత్యేక సంగీత కార్యక్రమాలకు భక్తులు, సంగీత ప్రియులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అధికారులు కోరారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి తరించాలని ఈవో విజ్ఞప్తి చేశారు.







# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి: కలెక్టర్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 23:**

డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సరిత, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్, సంబంధిత అధికారులతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి నార్కోటిక్ , నార్కోటిక్ కంట్ డ్రగ్స్ నియంత్ర ణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవా లని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అటవీశాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీ లించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికా రులకు సమాచారం అందించాలన్నారు. జిల్లాలోని ఆసు పత్రులు, మెడికల్ దుకాణాల్లో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని సూచిం చారు. చెడు అలవాట్లు వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు,బహిరంగ ప్రదేశాలలో మాదకద్రవ్యాల నిరోధక చర్యలు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీను, కలెక్టరేట్ సూపరిండెంట్ రాజేష్, డాక్టర్ శ్రావణ్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# భద్రాచలం అభివృద్ధిపై ప్రకటనలు కాదు.. నిధులు కావాలి

- **ఆ 5 పంచాయతీల విలీనంపై కేంద్రం, ఏపీతో సీఎం చర్చించాలి**
- **సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్**

**భద్రాచలం, జనవరి 23 (డిడి9 వార్త)**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం అభివృద్ధికి కీలకమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

**విలీన పంచాయతీలపై స్పష్టత ఇవ్వాలి**

రాష్ట్ర విభజన సమయంలో భద్రాచలం తీవ్రంగా నష్టపోయిందని, పట్టణానికి ఆనుకుని ఉండి ప్రస్తుతం ఏపీలో ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి తెలంగాణలో కలిపేలా ముఖ్యమంత్రి చొరవ చూపాలని వెంకటేశ్వర్లు కోరారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వంతో చర్చలు జరిపి, ఈ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించాలని అన్నారు. ఆ పంచాయతీలను తెలంగాణలో కలిపితేనే భద్రాచలం పట్టణానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

**గోదావరి సర్క్యూట్ - కరకట్ట పనులు**

బాసర నుంచి భద్రాచలం వరకు 'గోదావరి సర్క్యూట్' ఏర్పాటు చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఆలయ అభివృద్ధితో పాటు భద్రాచలం పట్టణ రక్షణ కోసం గోదావరి కరకట్టను ఎత్తు పెంచి, ఇరువైపులా పొడిగించే పనులకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, నాయకులు వై. వెంకట రామారావు, పి. సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, నకిరికంటి నాగరాజు, యు. జ్యోతి, అజయ్ కుమార్, జీవనజ్యోతి, డి. కనక శ్రీ, ఎస్. ఉపేంద్ర, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరు పట్టణ ప్రభుత్వ మీసేవ కేంద్రం సమగ్ర మరమ్మతులు పూర్తి

- **నూతన హంగులతో ప్రజలకు అందుబాటులోకి – జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**మణుగూరు. జనవరి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ఉన్న ప్రభుత్వ మీసేవ కేంద్రం భవనం సమగ్ర మరమ్మతులు పూర్తి చేసుకుని నూతన హంగులతో ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనాలో తెలిపారు. గత కొంతకాలంగా భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో మీసేవ కేంద్రంలో సేవలు పొందేందుకు వచ్చే ప్రజలు, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. మరమ్మతులకు ముందు మీసేవ కేంద్ర భవనంలో గోడలపై తీవ్రమైన తేమ, పైకప్పు స్లాబ్ ఊడిపోవడం, ఇనుప రాడ్లు బయటకు కనిపించడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంలో పైకప్పు నుంచి నీరు లీక్ కావడంతో కొన్ని గదుల్లో తాత్కాలిక ఏర్పాట్లతోనే సేవలు కొనసాగించాల్సి వచ్చిందని, దీనివల్ల ప్రజలకు అసౌకర్యం కలిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ పరిస్థితిని గమనించిన జిల్లా యంత్రాంగం, తక్షణమే స్పందించి ప్రభుత్వ మీసేవ కేంద్రం పునరుద్ధరణకు చర్యలు చేపట్టిందని తెలిపారు. మరమ్మతులలో భాగంగా దెబ్బతిన్న పైకప్పులు, గోడలను పూర్తిగా సరిచేయడంతో పాటు నీటి లీకేజీ సమస్యలను శాశ్వతంగా నివారించినట్లు చెప్పారు. అదేవిధంగా భవనం అంతటా నూతనంగా పెయింటింగ్ చేపట్టి, అవసరమైన నిర్మాణ పనులు పూర్తి చేసి భవనాన్ని మరింత సురక్షితంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. పునరుద్ధరణ అనంతరం ప్రభుత్వ మీసేవ కేంద్రం పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణంలో ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలను అందిస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మార్పుతో ప్రజలు సౌకర్యవంతంగా సేవలు పొందే అవకాశం ఏర్పడిందని, ప్రభుత్వ సేవలు మరింత వేగంగా, సులభంగా అందుతున్నాయని స్థానిక ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ మీసేవ కేంద్రం పునరుద్ధరణకు సకాలంలో చర్యలు తీసుకున్న సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రజల కోసం ప్రభుత్వ సేవా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలన్న జిల్లా పరిపాలన నిబద్ధతకు ఈ చర్య నిదర్శనంగా నిలుస్తోందని ఈ సందర్భంగా తెలిపారు.





# అంగన్వాడీ కేంద్రంలో వసంతపంచమి సందర్భంగా అక్షరాభ్యాసం

**డిడి9వార్త / రామగుండం జనవరి 24:**

పెద్దపల్లి జిల్లా, గోదావరిఖని 23, జనవరి : ఐ సి డి ఎస్, రామగుండం ప్రాజెక్ట్ సి డి పి ఓ,ఆదేశాల మేరకు గోదావరి ఖని, రాంనగర్ 4 లోని అంగన్వాడీ కేంద్రం లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేసి పిల్లలకు అంగన్వాడీ టీచర్ ఎన్ స్వరూప అక్షరభ్యాసం చేపించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ స్వరూప మాట్లాడుతూ..... సర్వ విద్యలకు ఆదారం సరస్వతిదేవి మాత అందుకే ఆతల్లి ముందు పుస్తకాలు, పెన్నులు, బలపాలు ఉంచి చిన్నారులను ఉన్నత విద్యలు అభ్యసించేల చేయాలి అని కోరినట్లు తెలిపారు. పిల్లలకు ఆటపాటలతో పాటు సృజనాత్మక పెంపొందించే విధంగా విద్యాబోధన ఉంటుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులో ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎన్ స్వరూప , ఆయ కే విజయ తల్లితండ్రులు పాల్గొన్నారు.




# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా మీడియా కృషి అభినందనీయం

- **ఎస్ఐ మేడ ప్రసాద్, ఎంపీడీవో జమాల్ రెడ్డి**
- **బూర్గంపాడులో 'తెలంగాణ వాణి' 2026 క్యాలెండర్ ఆవిష్కరణ**

**బూర్గంపాడు, జనవరి 23 (డిడి9 వార్త)**

సమాజ హితమే లక్ష్యంగా, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ మీడియా ప్రతినిధులు అందిస్తున్న సేవలు అభినందనీయమని బూర్గంపాడు ఎస్ఐ మేడ ప్రసాద్, ఎంపీడీవో జమాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 'తెలంగాణ వాణి' పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వారు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మేడ ప్రసాద్ మాట్లాడుతూ.. పత్రికలు సమాజానికి దిక్సూచిలా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఫలాలు పేద ప్రజలకు అందేలా చేయడంలో మీడియా పాత్ర కీలకమని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పనిచేస్తూ వార్తాపరంగా ప్రజలను చైతన్యపరచాలని కోరారు. సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. తెలంగాణ వాణి పత్రిక భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు అదనపు ఎస్ఐ ఇసనపల్లి నాగభిక్షం, ట్రైనీ ఎస్సై దేవ్ సింగ్ పాల్గొన్నారు. వీరితో పాటు బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు మరియు తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి యడారి శివరామకృష్ణ, సెక్రటరీ కేసుపాక రాజు, గౌరవ అధ్యక్షులు వనదాసు సాలయ్య, ఆర్. వెంకట్, ఎండి. బాబాజీ, ఎం. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంఈఓ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ల కు సన్మానం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఇటీవల లక్ష్మీదేవిపేట కాంప్లెక్స్ ఇంచార్జ్ హెడ్మాస్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బండి సురేశ్ కి వెంకటాపూర్ ఎంఈఓ ప్రభాకర్ ను, వెంకటాపూర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాధిక మేడమ్ గారు, ఎంఆర్సి స్టాఫ్ కరుణాకర్ , స్వాతి మరియు సిఆర్ పి బృందం పాద్య కుమార్, దేవి శాలువతో సత్కరించారు.

## పల్ల రాజేశ్వర్ రెడ్డి పై దాడి హేయమైనా చర్య

- **కాంగ్రెస్ నాయకుల తీరును ఖండించిన మాజీ ఎంపీపీ**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్యగా ములుగు టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి సుదీర్ యాదవ్ అన్నారు. జనగామ పట్టణంలో అభివృద్ధి పనుల కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన పల్ల రాజేశ్వర్ రెడ్డి పై మద్యం మత్తులో ఉన్న కొంతమంది నాయకులు దాడికి పూనుకోవడాన్ని తాము ఖండిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మరోసారి ఇలాంటి దాడులు పునరావృతం అయితే సహించేది లేదని ఆమె తెలిపారు.



## గోపాల మిత్రల సేవలను రైతులు వినియోగించుకోవాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ములుగు మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరము నిర్వహించడం జరిగినది. ఈ శిబిరమును సర్పంచ్ డాక్టర్ బానోత్ జైల్ సింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరమునకు 62 పశువులు రాగా వాటికి స్థానిక డాక్టర్ మహతి గర్భకోశ వ్యాధి నిర్ధారణ చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక డాక్టర్ మహతి మాట్లాడుతూ లింగ నిర్ధారణ చేసిన ఆడ దూడలు పుట్టే స్కీము గోపాల మిత్రల వద్ద అందుబాటులో ఉన్నదని రైతులు వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ ఈ.ఓ. సంపత్ రావు మాట్లాడుతూ పాడి రైతులు చూడి నిలువని పశువులు ఏమైనా ఉంటే ఇటువంటి క్యాంపులలో చూడినిచ్చే విధంగా చూసుకోవాలని అదేవిధంగా పాడిపశువులకు విధిగా పచ్చిగడ్డి, మినరల్ మిక్చర్ అందించాలని కోరడం జరిగింది. ఈ శిబిరానికి ములుగు డి.వి.ఎ.హెచ్.ఓ కొమురయ్య, ఏ. ఉన్నడిలు రఘుబాబు, గోపాలకృష్ణ, డాక్టర్లు నవత, శ్రీనిధి మరియు స్థానిక గోపాల మిత్రల సూపర్వైజర్ ఏ ఆయిలుమల్లు స్థానిక గోపాలమిత్రలు శనిగరపు గణేష్, రాజేందర్ లతోపాటు ఉపసర్పంచ్ కృష్ణ, కారోబార్ తులసిమొగ్గ కిషన్, రైతులు రవీందర్ రెడ్డి,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ వేదికగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ప్రస్తావిస్తా

**అశ్వరావుపేట:( డిడి9 వార్త)**

గ్రామాల పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యానికి పునాదిగా నిలుస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ జారె ఆదినారాయణ అన్నారు. దమ్మపేట మండలం మందలపల్లి సెంటర్‌లో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గారు స్వయంగా పాల్గొని కార్మికులకు అండగా నిలిచారు.



గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన వీధులు, అంతర్గత రోడ్లలో చెత్తను తొలగిస్తూ పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్న సమయంలో అక్కడికి చేరుకున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ , చీపురు చేతబట్టి రోడ్ల వెంట చెత్తను తొలగిస్తూ శుభ్రత పనుల్లో నేరుగా పాల్గొన్నారు. ప్రజాప్రతినిధి స్థాయిలో కాకుండా సాధారణ పౌరుడిగా పనిచేయడం ద్వారా పరిశుభ్రతపై సమాజంలో అవగాహన పెంచేలా ఆయన చేసిన ప్రయత్నం స్థానికుల ప్రశంసలు పొందింది.

ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె అది నారాయణ మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికులు ఎండా వానా, పగలు రాత్రి అన్న తేడా లేకుండా గ్రామాల పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. వారి సేవల వల్లే గ్రామాల్లో అంటువ్యాధులు దూరంగా ఉంటున్నాయని, ప్రజలు ఆరోగ్యంగా జీవించగలుగుతున్నారని పేర్కొన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలు కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, అది సమాజానికి చేస్తున్న గొప్ప సేవగా అభివర్ణించారు. పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు స్పష్టం చేశారు. తక్కువ వేతనాలు, పనిభారం, భద్రతా పరికరాల కొరత, ఉద్యోగ భద్రత వంటి సమస్యలపై కార్మికులు తన దృష్టికి తీసుకువచ్చిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాసనసభ వేదికగా తప్పకుండా ప్రస్తావిస్తానని వారికి హామీ ఇచ్చారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కాసేపు ముచ్చటించిన ఎమ్మెల్యే గారు వారి కుటుంబ పరిస్థితులు, జీవన సమస్యలు, ఆరోగ్య అవసరాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం వారివరకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వం తరపున వారికి అవసరమైన అన్ని విధాల సహకారం అందేలా తనవంతు ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పరిశుభ్రతకు సంబంధించిన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను నిర్దిష్ట ప్రదేశాల్లోనే వేయాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పౌరుల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే గారు స్వయంగా శుభ్రత పనుల్లో పాల్గొనడం గ్రామస్థులలో మంచి స్పందనను రేపింది. ప్రజాప్రతినిధులు కూడా క్షేత్రస్థాయిలో ప్రజలతో కలిసి పనిచేయాలన్న సందేశం ఈ కార్యక్రమం ద్వారా బలంగా వెళ్లిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు, పారిశుధ్య కార్మికులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు... అత్యంత శక్తివంతమైన వజ్రాయుధం

- **ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలి: ఐటీడీఏ ఏపీఓ డేవిడ్ రాజ్**
- **ఐటీడీఏ కార్యాలయంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**



**భద్రాచలం, జనవరి 23 ( డిడి9 వార్త )**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైన వజ్రాయుధమని, 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు విధిగా ఓటరుగా నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని భద్రాచలం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ పిలుపునిచ్చారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఐటీడీఏ ప్రాంగణంలో అధికారులు, సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి ఆయన ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఓటుకు ఉందని, ప్రతి ఓటరు తన అమూల్యమైన ఓటును ఎటువంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన పెరిగినప్పుడే సమర్థవంతమైన, బాధ్యతాయుతమైన పాలన సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన యువతను ఓటర్లుగా నమోదు చేసేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

**జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం**

ఎన్నికల ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎందరో పోరాటాల ఫలితంగా సిద్ధించిన ఈ హక్కును గౌరవిస్తూ, సరైన ప్రతినిధులను ఎన్నుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

"భారతదేశ పౌరులమైన మేము.. మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణను పరిరక్షిస్తామని, మతం, జాతి, కులం, భాష వంటి భేదాలకు తావు లేకుండా నిర్భయంగా ఓటు వేస్తాం" అని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏవో సున్నం రాంబాబు, ఈఈ (ట్రైబల్ వెల్ఫేర్) మధుకర్, పివిటిజి అధికారి గన్యా, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డిఎంజిసిసి సమ్మయ్య, ఏపీఓ (పవర్) వేణు, ఆర్ఓఎఫ్ఆర్ డిటి లక్ష్మీనారాయణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, జెడిఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ తదితర విభాగాల అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగిసిన తల్లిదండ్రుల, అధ్యాపకుల సమావేశం..

**జనవరి 23 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శుక్రవారం మెగా పేరెంట్స్ & టీచర్స్ మీటింగ్ ను ప్రిన్సిపాల్ కోకిల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి తాటి సరస్వతి, ఉప సర్పంచ్ ఎస్.కె సన్నీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు పరీక్షా సమయం దగ్గర పడుతున్నందున సెల్ ఫోన్ వాడకం తగ్గించుకోవాలని.. శ్రద్ధతో బాగా చదువుకొని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తేవాలని, మునుముందు అందరూ మంచి స్థాయికి రావాలని ఆశిస్తున్నామని తెలిపారు.. కళాశాలకు సంబంధించిన అన్ని సదుపాయాలు కమిషనర్ గారు కల్పిస్తున్నారని, 13 లక్షల విలువైన 4 డిజిటల్ ప్యానెల్ బోర్డ్స్ ని పంపించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, కళాశాల ఉపన్యాసక సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వసంత పంచమి సందర్భంగా శ్రీ సరస్వతి శిశుమందిరంలో అక్షరాభ్యాసం

**మంథని, జనవరి 23(డిడి 9 వార్త):**

విద్యకు అధిదేవత అయిన శ్రీ సరస్వతి దేవి అనుగ్రహం పొందే పవిత్ర దినమైన వసంత పంచమి సందర్భంగా, వాగుగడ్డ, మంథనిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు తొలి సారిగా అక్షరాలను నేర్చుకుంటూ, విద్యా జీవితానికి శుభారంభం చేశారు. వేదోక్త మంత్రోచ్చారణల మధ్య, సంప్రదాయబద్ధంగా అక్షరాభ్యాసం జరగడం విశేషంగా నిలిచింది. సరస్వతి శిశు మందిరాలు విద్యా రంగంలో కేవలం విద్యనే కాకుండా, సంస్కారం, సంప్రదాయం, భారతీయ విలువలతో కూడిన సమగ్ర విద్యను అందిస్తున్న సంస్థలుగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి.ప్రత్యేకంగా, అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభం నుంచే శిశుమందిరాలు క్రమబద్ధంగా నిర్వహిస్తూ రావడం గర్వకారణం.ఒకప్పుడు ఈ సంప్రదాయం ప్రధానంగా సరస్వతి శిశుమందిరాలకు మాత్రమే పరిమితమై ఉండగా, నేడు అన్ని పాఠశాలల్లో అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఇది సరస్వతి శిశుమందిరాలు చూపిన దిశకు, వాటి విద్యా విధానాల ప్రాముఖ్యతకు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్‌మెంట్, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం పాఠశాల ప్రబంధాకారిణి అధ్యక్షులు కర్నె ప్రసూన మాట్లాడుతూ "విద్య అనేది కేవలం అక్షరాలకే పరిమితం కాకుండా, జీవితానికి మార్గదర్శకంగా ఉండాలి అనే భావనతో శిశుమందిరాలు పని చేస్తున్నాయి" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ పిల్లలకు ఈ పవిత్ర అవకాశం కల్పించినందుకు పాఠశాల కార్యదర్శి మాడిశెట్టి సురేందర్ , పాఠశాల ప్రధానాచార్యులు నాంపల్లి సంధ్య కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రతి ప్రాణం అమూల్యమే... నిర్లక్ష్యానికి చోటులేదు

- **ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు భద్రత : సీపీ అంబర్ కిషోర్ ఝా**
- **ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో 'అరైవ్–అలైవ్' రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం**



**పెద్దపల్లి బ్యూరో, జనవరి23 (డిడి9 వార్త):**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక "అరైవ్-అలైవ్" కార్యక్రమంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి డీసీపీ రాంరెడ్డి ఉత్తర్వులతో, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ పర్యవేక్షణలో జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ఎన్టీపీసీ ఉద్యోగులు, యువకులు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై షార్ట్ ఫిలిమ్స్, పాటలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల దుష్పరిణామాలను వివరించారు.

**బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలకు అడ్డుకట్ట**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ... "పోలీసులు ఎంత అవగాహన కల్పించినా, ప్రజలు స్వయంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు తగ్గుతాయి. మనం నిబంధనలు పాటించినా ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరగవచ్చు. అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడపాలి" అని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి కుటుంబంలో ఒక్కరి ప్రాణం కూడా అమూల్యమని గుర్తుంచుకోవాలని అన్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు : ఎన్టీపీసీ అధికారులు**

ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాట్లాడుతూ..., సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటామని, ఉల్లంఘించిన వారిపై చర్యలకు పోలీసులకు సమాచారం అందిస్తామని తెలిపారు. ఇది బాధ్యతగల పౌరుడిగా తీసుకున్న నిర్ణయమని పేర్కొన్నారు.

**ప్రతిజ్ఞ, వాల్ పోస్టర్ల ఆవిష్కరణ**

ఈ సందర్భంగా పోలీసులు, ఎన్టీపీసీ అధికారులు కలిసి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం "అరైవ్-అలైవ్" వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

**రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను చిదిమేస్తున్నాయి**

రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలు, శాశ్వత వికలాంగులైన వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక, మానసిక వేదనపై సీపీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ "నేను తప్పు చేయను - ఎదుటివారిని తప్పు చేయనివ్వను" అనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ట్రాఫిక్ ఏసీపీ సి.హెచ్. శ్రీనివాస్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్ఐ వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం స్వనిధి రుణాల పంపిణీకి ప్రధాని శ్రీకారం

- **కేరళ నుంచి ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన వీధి వ్యాపారులు**
- **యూనియన్ బ్యాంక్, ఎస్‌బీఐ శాఖల్లో ప్రత్యేక కార్యక్రమాలు**


**పెద్దపల్లి బ్యూరో, జనవరి 23 (డిడి9 వార్త):**

దేశవ్యాప్తంగా లక్ష మంది వీధి వ్యాపారులకు పీఎం స్వనిధి పథకం ద్వారా రుణాలు, క్రెడిట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోడీ కేరళ రాష్ట్రంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని గోదావరిఖని ప్రాంతంలోని వీధి వ్యాపారులు, మెప్మా ఆర్‌పీలు వీక్షించారు. ప్రధాని సందేశాన్ని శ్రద్ధగా విన్నారు.

ఈ కార్యక్రమాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎంఎల్‌పురం), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గోదావరిఖని శాఖల్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మెప్మా టీంసీ మౌనిక, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఊర్మిళ, శ్వేత, ప్రియదర్శిని, శమంత తదితరులు పాల్గొన్నారు.

పీఎం స్వనిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఆర్థిక భద్రత, స్వయం ఉపాధికి ప్రోత్సాహం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.







# ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి..

- **నిర్భయంగా ఓటువేద్దాం --- ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం**

**మణుగూరు. జనవరి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం నాడు "జాతీయ ఓటర్ దినోత్సవం" సందర్భంగా తహసీల్దార్ అద్దంకి. నరేష్ ఆధ్వర్యంలో ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.ప్రజాస్వామ్యం పై విశ్వాసంతో ఎన్నికల ప్రక్రియ ను స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా కొనసాగిస్తామని ఓటర్లు ప్రమాణం చేశారు.కుల, మత, వర్గ విభేదాలకు తావు లేకుండా, ఎటువంటి ఒత్తిడులకు లోను కాకుండా నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకుంటామని వారు స్పష్టం చేశారు. ఓటుహక్కు ప్రాధాన్యతను వివరిస్తూ తహసీల్దార్ అద్దంకి నరేష్ అవగాహన కల్పించారు.



# ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ..

- **పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్**

**జనవరి 23 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం తిప్పాపురం గ్రామపంచాయతీ కలిపాక గ్రామంలో కుంజా అరుణ, ప్రసాద్ దంపతుల ఇందిరమ్మ ఇల్లు ముహూర్తానికి తిప్పాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ సంద శిరీష హాజరై కొబ్బరి కాయ కొట్టి ముహూర్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం లో వచ్చినటువంటి ఇందిరమ్మ ఇళ్లను అందరూ సద్వినియోగపరుచుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం అని.. ప్రజలకోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని.. ఆమె అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సబ్కా సుశీల, వార్డు నెంబర్ సూరమ్మ, జిమిడి లక్ష్మణరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వసంత పంచమి సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు...

**జనవరి 23 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గల శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు , అభిషేకాలు అర్చకులు శ్రీ కొండూరి శ్రీనివాస శర్మ గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు తలంబ్రాలు గోటితో వలిచే కార్యక్రమం వేదమంత్రాలతో, శ్రీరామ సంకీర్తనలతో, అత్యంత భక్తి భావంతో జరిగినది. ఈ కార్యక్రమంలో మండల నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగపరచుకోవాలి

**మంథని జనవరి 23(డిడి 9 వార్త):**

ప్రభుత్వ కళాశాలలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ (ఎఫ్ ఏ సీ)ఉషా అన్నారు. శుక్రవారం మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కాలంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు నడుస్తున్నాయన్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన, కాలానికి అనుగుణంగా విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన, పోటీ పరీక్షలకు ప్రత్యేక తరగతులు, యోగ, ఎన్ఎస్ఎస్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థి యొక్క సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉదయం సాయంత్రం సమయంలో సైతం స్టడీ అవర్స్ చేపడుతున్నామన్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేటుకు వెళ్లే బదులు ప్రభుత్వ కళాశాలలో చదివిస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కళాశాల నుండి గుండోజు శ్రీజ జిల్లాలో మొదటి స్థానం సాధించడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల సహకారం ఉంటేనే ఇలాంటి ఫలితాలు సాధించడం జరుగుతుందన్నారు. ఎంతో అనుభవం ఉన్న అధ్యాపకులను వినియోగించుకొని విద్యార్థులు తమ సామర్థ్యాలకు మెరుగుపెట్టాలన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుపతి, తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, సబిత, మౌనిక, సురేష్ , దీపారాణి సిబ్బంది అనసూయ, ప్రభాకర్ పాల్గొన్నారు






# వసంత పంచమి వేళ అక్షర శ్రీకారం

- **రామగుండంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు**
- **కళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో విద్యారంభ కార్యక్రమాలు**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి 23 (డిడి9 వార్త):**

వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం పరిసర ప్రాంతాల్లో విద్యారంభ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో వసంత పంచమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాగండ్ల జమున, ప్రిన్సిపల్ వెంకన్న, వైస్ ప్రిన్సిపల్ నర్సింగరావు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా జనవరి 23, 2026 న శ్రీ సరస్వతి శిశు మందిర్ (ఇంగ్లీష్ మీడియం), శారదానగర్-గోదావరిఖని పాఠశాల ప్రాంగణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి మాత దేవాలయంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100కిపైగా చిన్నారులు అక్షర శ్రీకారం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రార్థన, గణపతి పూజ, గాయత్రి మహా యజ్ఞం నిర్వహించడంతో పాటు చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బంక రామస్వామి, సమితి అధ్యక్షులు గంగాడి భగవాన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యక్షులు కొత్త కాపు సుధాకర్ రెడ్డి, సమితి కోశాధికారి బైస రఘుసింగ్, పాఠశాల కార్యదర్శి విజయగిరి సూర్యప్రకాశ్, సహ కార్యదర్శి కుడికాల కృష్ణ, కోశాధికారి మండ దుర్గాప్రసాద్, సభ్యులు సాగర్ రాజు, కోడూరు రమేష్, ప్రధానాచార్యులు ఎర్రంరాజు శ్రీధర్ రాజు, ఆచార్య మాతాజీలు, పోషకులు, హితైషులు పాల్గొన్నారు. ఇదే రోజున రామగుండం ప్రాజెక్టు అల్లూరి సెక్టర్ ఇందిరానగర్ అంగన్వాడి కేంద్రంలో కూడా వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సునీత, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వసంత పంచమి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు చిన్నారుల్లో విద్యాపై ఆసక్తిని పెంపొందించాయని నిర్వాహకులు తెలిపారు.

# గణతంత్ర వేడుకల్లో సింగరేణి ఉద్యోగులకు సత్కారం

- **ఆర్జీ–1 ఏరియాలో ఉత్తమ ఉద్యోగులకు సన్మానం**
- **జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రధాన వేడుకలు**
- **ఆర్జీ–1 జీఎం డి.లలిత్ చేతుల మీదుగా పురస్కార ప్రదానం**

**పెద్దపల్లి బ్యూరో, జనవరి23 (డిడి9 వార్త):**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 పరిధిలో అత్యుత్తమంగా పని చేసిన ఉద్యోగులను ఎంపిక చేసి సన్మానించనుంది. ఈ మేరకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్న ప్రధాన వేడుకల్లో, ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులకు శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేయనున్నారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైనవారు:

బానోత్ బాస్కర్ రావు - ఫిట్టర్, జిడికే 1 అండ్ 3 ఇంక్లైన్

పి. చంద్రయ్య - లైన్‌మన్, జిడికే 1 అండ్ 3 ఇంక్లైన్

యండి అబ్దుల్ రహీం - ఎలక్ట్రిషియన్, జిడికే 2అండ్ 2ఏ ఇంక్లైన్

బత్తుల సంపత్ కుమార్ - కోల్ కట్టర్, జిడికే 2అండ్ 2ఏ ఇంక్లైన్

తోడేటి సుధాకర్ - ఫిట్టర్ (టిఅండ్ఎస్) (గ్రేడ్A), జిడికే 11 ఇంక్లైన్

తాటి మల్లేశం - సపోర్ట్‌మెన్, జిడికే 11 ఇంక్లైన్

కాటం రాజీ రెడ్డి - జనరల్ అసిస్టెంట్, జిడికే 5 ఓసి

కుక్కల రాజేష్ - జనరల్ అసిస్టెంట్ (హెచ్ ఇ ఎం ఎం), జిడికే 5 ఓసి

**బెస్ట్ సింగరేణియన్‌కు ప్రత్యేక గౌరవం**
**కొత్తగూడెం ప్రధాన వేడుకల్లో సీఎండీ చేతుల మీదుగా సన్మానం**

సి. రాఘవ రెడ్డి - ఫిట్టర్ (ఓసిపి), జిడికే 5 ఓసిని "బెస్ట్ సింగరేణియన్"గా ఎంపిక చేశారు.

వీరికి కొత్తగూడెం ప్రధాన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సింగరేణి సిఎండి చేతుల మీదుగా బహుమతులు మరియు ఘన సన్మానం నిర్వహించనున్నారు.



LIST OF BEST EMPLOYEES TO BE HONOURED ON 26.01.2026 IN RG.I AREA

| Name / EC No. / Designation / Mine | Photo | Name / EC No. / Designation / Mine | Photo |
|---|---|---|---|
| BANOTH BHASKARA RAO, FITTER, GDK-1&3 INCLINE | | THODETI SUDHAKAR, FITTER, T&S, Gr-A, GDK-11 INC | |
| P.CHANDRAIAH, LINEMAN, GDK-1&3 INCLINE | | THATI MALLESHAM, SUPPORTMAN, CATEGORY-IV, GDK-11 INCLINE | |
| MD ABDUL RAHEEM, ELECTRICIAN, GDK-2&2A INCLINE | | KATAM RAJI REDDY, GENERAL ASST, GDK-CM(2,2A&5) | |
| BATHULA SAMPATH KUMAR, COAL CUTTER, GDK-2&2A INCLINE | | KUKKALA RAJESH, GEN. ASST(HEMM), GDK-CM(2,2A&5) | |

Best Singarenian : Sri Ch. Raghava Reddy, EC.No. 878542, Fitter(OCPs), GDK-CM (2,2A&5), RG.I

Best Officer:



# ప్రజలకు త్వరిత న్యాయం అందాలి

**భూపాలపల్లి జనవరి 23 (డిడి 9వార్త )**

జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందే ఉద్దేశంతో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శుక్రవారం నాడు గోరి కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణం, పరిసరాల శుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణ విధానం తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించడంతో పాటు, త్వరిత న్యాయం, పారదర్శక సేవలు అందేలా ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. శాంతి-భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల విశ్వాసాన్ని పెంపొందించే విధంగా విధులు నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలుగవద్దు

**భూపాలపల్లి జనవరి 23 ( డిడి 9 వార్త )**

మేడారం జాతరకు వెళ్లే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు ఆయన కాటారం నుండి మహా ముత్తారం వరకు, భూపాలపల్లి నుండి గొల్ల బుద్దారం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారుల మరమ్మత్తులు, గుంతల పూడ్చివేత, రోడ్డు వెడల్పు, సైన్‌బోర్డుల ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కమలాపూర్‌లో జరుగనున్న మినీ మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుధ్యం, పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని,భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రవాణా నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మినీ మేడారం ఆలయ పూజారులకు భవన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు రమేష్, శ్రీనివాసు పాల్గొన్నారు.



# రామగుండం కమిషనర్‌కు రూల్స్ వర్తించవా..!!

- అధికార పార్టీ అండతోనే కొనసాగుతున్నారా!
- ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బదిలీ చేయాలి
- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి మద్దెల దినేష్ లేఖ




**పెద్దపల్లి బ్యూరో, జనవరి23 (డిడి9 వార్త):**
పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మరియు రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్‌ను వెంటనే బదిలీ చేయాలని కోరుతూ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.

అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా సంబంధిత అధికారి 2023 జూలై 22న బాధ్యతలు చేపట్టారని, 2023 నవంబర్ 30న జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా కొనసాగారని పేర్కొన్నారు. ఆ ఎన్నికల సమయంలో సుమారు 200కు పైగా పోలింగ్ బూత్‌లలో అధికారులు, ఓటర్ల సౌకర్యార్థం కాంట్రాక్ట్ పద్ధతిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలకు సంబంధించిన నిధుల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

అదేవిధంగా 2023 మే 13న జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఇట్టి అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారని, ఆ సమయంలోనూ అధికారులు, ఓటర్లకు సౌకర్యాల కల్పన పేరుతో కాంట్రాక్టర్లకు అప్పగించిన పనులకు సంబంధించిన నిధులు ఇప్పటికీ పూర్తిగా చెల్లించలేదన్న ఆరోపణలు ఉన్నాయని ఆయన అన్నారు.

2023 అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో, అదనపు కలెక్టర్‌గా, రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్‌గా కొనసాగుతూ అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని మద్దెల దినేష్ ఆరోపించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ నేతలకు, స్థానిక ఎమ్మెల్యేకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తూ అనధికారిక పార్టీ నాయకురాలిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.


రామగుండం నగర పాలక సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులను మానసికంగా వేధిస్తూ, ఇతర కమిషనర్లపై ఒత్తిడి తెచ్చి వారు బదిలీ తీసుకునేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రమంలోనే 2024 సెప్టెంబర్‌లో ఇంచార్జ్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారని తెలిపారు.

రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఇట్టి అధికారి కొనసాగితే అధికార పార్టీకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 50 డివిజన్లను 60కి పెంచుతూ చేసిన పునర్విభజనలో అధికార పార్టీ నేతల సూచనల మేరకే వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ముసాయిదా, తుది ఓటర్ లిస్టులు కూడా అనేక తప్పులతో రూపొందించారని పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ స్పందించి, పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా, రామగుండం నగర పాలక సంస్థ ఇంచార్జీ కమిషనర్‌గా కొనసాగుతున్న అధికారిని తక్షణమే బదిలీ చేసి, స్థానిక సంస్థల ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మద్దెల దినేష్ విజ్ఞప్తి చేశారు.

# మృత్యువుతో ముద్దులాట!!

- కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం
- స్తంభాలపై అడ్డగోలుగా ఉన్న కేబుల్ వైర్లను తొలగించాలి
- స్తంభానికి స్తంభమే ఆధారం.. తక్షణమే స్పందించాలి
- ప్రాణాలు పోయాక స్పందిస్తారా?
- 49వ డివిజన్ వాసుల నిలదీత



**పెద్దపల్లి బ్యూరో, జనవరి23 (డిడి9 వార్త):**
ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్రైవేట్ సంస్థలు విద్యుత్ స్తంభాలపై అడ్డగోలుగా ఏర్పాటు చేస్తున్న కేబుల్ వైర్లు 49వ డివిజన్ ప్రజల పాలిట శాపంగా మారాయి. పద్మావతి కాలనీలోని ఒక ప్రధాన విద్యుత్ స్తంభం, కేబుల్ వైర్ల అధిక భారంతో పూర్తిగా దెబ్బతిని ఎప్పుడైనా కూలిపోవడానికి సిద్ధంగా ఉండటం స్థానికుల్లో తీవ్ర భయాందోళనకు కారణమవుతోంది. ప్రస్తుతం ఆ స్తంభం పక్కనే ఉన్న ఒక ప్రైవేటు టెలికాం స్తంభాన్ని ఆనుకొని ప్రమాదకర స్థితిలో నిలబడి ఉంది. వర్షం కురిసినా, గాలి వీచినా స్తంభం ఎప్పుడు కూలిపోతుందోనన్న ఆందోళనతో కాలనీ వాసులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారు. ప్రైవేట్ కేబుల్ సంస్థలు ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కుతూ విద్యుత్ స్తంభాలపై కేబుల్స్ వేస్తున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్తంభానికి స్తంభమే ఆధారంగా మారిన పరిస్థితి పెను ప్రమాదానికి దారి తీస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఏదైనా అపశ్రుతి జరగకముందే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ప్రమాదకర స్థితిలో ఉన్న స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని 49వ డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రాణాలు పోయాక స్పందిస్తారా? అంటూ స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు. యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొంటుందా? లేక ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తుందా? అనేది వేచి చూడాల్సి ఉంది.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

**మంథని, జనవరి 23 (డిడి 9 వార్త):**
రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో నీ A బ్లాక్‌లో మొల్లు రోజా-రాజు కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బుధవారం ముగ్గు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంపై ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ZPTC ఎల్ల శశిరేఖ రామ్మూర్తి, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు తీగల సదయ్య, మాజీ వార్డు సభ్యుడు సట్ల రాజ్ కుమార్, ఉప సర్పంచ్ యాసం సతీష్, వార్డు సభ్యులు పందుల సోము, గోపాలకృష్ణ, సాహితీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## అంగన్‌వాడీ కేంద్రంలో వసంత పంచమి వేడుకలు – పిల్లలకు అక్షరాభ్యాసం

**మంథని, జనవరి 23 (డిడి 9 వార్త):**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీలోని సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు గ్రామ సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి అక్షరాభ్యాసం చేయించారు. విద్యాభ్యాసానికి ఇది మంచి ఆరంభమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్యాల పద్మ, కొయ్యడ పద్మ, ఆశా వర్కర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## శ్రీరామనవమి నాటికి ‘గిరి మాల్’ సిద్ధం కావాలి

- అత్యాధునిక హంగులతో నిర్మాణం చేపట్టాలి
- గిరిజన ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ సౌకర్యం
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశం

**భద్రాచలం, జనవరి 23 డిడి9 వార్త**
భద్రాచలం పట్టణంలో తలపెట్టిన ‘గిరి మాల్’ పనులను వేగవంతం చేసి, శ్రీరామనవమి నాటికి భక్తులకు, వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీఓ) బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐటీడీఏ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో డీఆర్‌డీఏ, ఐటీడీఏ అధికారులతో గిరి మాల్ ఏర్పాటుపై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ మాట్లాడుతూ, గిరిజన గ్రామాల నుంచి సేకరించిన అటవీ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ కల్పించడమే లక్ష్యంగా ఈ మాల్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న జీసీసీ గిరిజన బజార్‌ను ఆధునీకరించి, చూపరులను ఆకట్టుకునేలా లైటింగ్, రేక్స్, ఫర్నిచర్‌తో కొత్త డిజైన్లను సిద్ధం చేయాలన్నారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభించి, మార్చి 10వ తేదీ నాటికి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని ఈఈ (ట్రైబల్ వెల్ఫేర్) మధుకర్, ఏపీఓ (పవర్) వేణులను ఆదేశించారు. గిరి మాల్‌లో అటవీ ఉత్పత్తులైన ఇప్పపువ్వు, కరక్కాయ పొడి, చింత చిగురు, కుంకుడుకాయలతో పాటు రోజువారీ అవసరమయ్యే నిత్యవసర సరుకులు, పూజా సామాగ్రి, కాస్మెటిక్స్, మిల్లెట్ బిస్కెట్లు, పప్పు దినుసులు, రకరకాల బియ్యం, పచ్చళ్లు, కారం పొడి, పసుపు వంటి వస్తువులను ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో విక్రయించనున్నట్లు పీఓ వివరించారు. భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు, పర్యాటకులకు ఇవి నాణ్యమైన ధరలకే లభించేలా చూడాలన్నారు. జిల్లాలోని రైతులు పండించే పంటలు, వారు సరఫరా చేసే ప్రోడక్ట్స్ వివరాలను సేకరించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ ఉదయ్ కుమార్‌ను ఆదేశించారు. గిరి మాల్‌లో వస్తువుల అమరిక, స్టోర్ రూమ్ ఏర్పాటుపై స్పష్టమైన ప్రణాళికలు ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, డీఎం (జీసీసీ) సమ్మయ్య, డీఈ హరీష్, టీఏ శ్రీనివాస్, జేడీఎం హరికృష్ణ, డీఆర్‌డీఏ ఏపీఎం ప్రసాద్ రెడ్డి, ఏపీఎం త్రిగుణ తదితరులు పాల్గొన్నారు.



## దీర్ఘకాలం నుండి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించిన సర్పంచ్..

**మణుగూరు. జనవరి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎంతో కాలం నుంచి అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సరఫరా, మరియు మురుగునీటి సమస్యలను శుక్రవారం నాడు సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత పంచాయతీ సిబ్బంది తో దగ్గర ఉండి పర్యవేక్షిస్తూ సమస్యలను పరిష్కరించారు.గ్రామంలోని గిరిజన స్టోర్ ప్రక్కన ఉన్నటువంటి ఎస్ సి కాలనీ లో చాలా కాలం నుంచి సరైన డ్రైనేజ్ కాలువలు లేక మురుగునీరు ఎక్కడివక్కడ నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతూ దోమలు విపరీతంగా పెరిగిపోయి కాలనీ ప్రజలు అనేక రకాల వ్యాధులతో,జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలుసుకుని వెంటనే తమ సిబ్బందితో సైడు కాలువలు శుభ్రం చేసి మురుగునీటిని పక్కనే ఉన్న వాగు లోనికి వెళ్లే విధంగా ఏర్పాటు చేశారు. అదే విధంగా ఎస్ సి కాలనీ వాసులకు చాలాకాలం నుండి గోదావరి మంచినీరు రాక బాధపడుతున్నారు అని తెలుసుకుని వెంటనే సిబ్బందితో పైపులైన్ ఏర్పాటు చేసి మంచినీటిని అందించడం జరిగింది. ఎంతో కాలంగా పరిష్కారం కాని సమస్యలను తమ బాధలను అర్థం చేసుకుని వెంటనే పరిష్కరించిన కూనవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ఏనిక శ్వేత కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు, ఎనిక. బాలకృష్ణ, గొర్రె.ప్రశాంత్ మరియు పంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.



## నాగేపల్లి లో డ్రైనేజీ పూడికతీత పనుల ప్రారంభం

**మంథని, జనవరి 23 (డిడి 9 వార్త):**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామపంచాయతీలో గత రెండు సంవత్సరాలుగా స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన కారణంగా పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీలో దుర్గంధం వస్తోందని గ్రామ ప్రజలు సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై స్పందించిన సర్పంచ్, పంచాయతీ కార్యదర్శితో చర్చించి అత్యవసర సేవల కింద గ్రామంలో పేరుకుపోయిన డ్రైనేజీ పూడికతీత పనులను చేపట్టాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి స్వప్న తెలిపిన వివరాల మేరకు, గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా పేరుకుపోయిన మురికి కాలువల పూడికను తొలగించేందుకు ఈరోజు ఏ బ్లాక్ 1వ వార్డు నుంచి పూడికతీత పనులు ప్రారంభించారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో దశలవారీగా డ్రైనేజీ పూడికతీత పనులు చేపట్టి పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాసం సతీష్, పంచాయతీ కార్యదర్శి స్వప్న, 1వ వార్డు సభ్యుడు పందుల సోము, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

**భూపాలపల్లి జనవరి 23 ( డిడి 9 వార్త )**



మేడారం జాతర సందర్భంగా భక్తుల రాకపోకల సౌలభ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శుక్రవారం నాడు నార్లాపూర్ నుండి భూపాలపల్లి తో పాటు నార్లపూర్ నుండి కాల్వపెల్లి మీదుగా కాటారం వరకు ఎగ్జిట్ మార్గాన్ని పరిశీలించారు. జాతర నుంచి తిరిగి వచ్చే వాహనాలు సాఫీగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రయాణించేలా రహదారి పరిస్థితులను పరిశీలించి, అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జాతర విధుల్లో పాల్గొనే పోలీస్ సిబ్బందికి మెస్ సౌకర్యాలు, నివాస ఏర్పాట్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా ఉండేలా చూడాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేడారం నుంచి నార్లాపూర్ మీదుగా భూపాలపల్లి వచ్చే మార్గంలో మూల మలుపులు అధికంగా ఉన్నందున వాహనదారులు అత్యంత జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మూల మలుపుల వద్ద వాహనదారులకు ముందుగా హెచ్చరికలు అందించేలా అవసరమైన ఇండికేషన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతర సమయంలో పశువులను,రోడ్లపైకి రాకుండా చూడాలని వాటివల్ల రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వాటిని రాకుండా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జాతర సందర్భంగా రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రమాదాల నివారణకు భక్తులు, వాహనదారులు పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి: సర్పంచ్ కొండవేన దివ్య పిలుపు

**మంథని, జనవరి 23 (డిడి 9 వార్త):**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ అధ్యక్షత వహించగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, నీటి పైప్‌లైన్ మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరారు. అలాగే ప్రధాన వీధుల్లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రధాన రహదారి వెడల్పులో భాగంగా సీ బ్లాక్‌లో మొరంలో పాతుకుపోయిన చేతిపంపులను పునరుద్ధరించాలని సూచించారు. పోచమ్మవాడలో అసంపూర్తిగా ఉన్న ఎస్సీ భవనాన్ని పూర్తి చేయాలని కూడా గ్రామ సభలో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొండవేన దివ్య మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను పారదర్శకంగా వినియోగిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, పన్నులు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉప సర్పంచ్ సతీష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుడు కదార కళాధర్ రెడ్డికి నివాళులు

**మంథని, జనవరి 23 (డిడి 9 వార్త):**

సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందు ఉన్న అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుడు కదార కళాధర్ రెడ్డి చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, తెలంగాణ తొలి మరియు చివరి దశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, కుల సంఘాల జేఏసీ అధ్యక్షుడు చలుకల జవహర్, కోరుకొప్పుల సదానందం, దేవా శీను, చిందం రాజేశ్వర్, కొండ సమ్మయ్య, ఆరెందల ప్రకాష్, తొగరి స్వామి, ఎండి అభిబ్, కొవ్వూరి బానేష్ తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు కదార కళాధర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ డ్రైవర్ల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఐటీడీఏ పీఓ

**భద్రాచలం, జనవరి 23 (డిడి 9 వార్త)**

తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల కేంద్ర సంఘం భద్రాచలం డివిజన్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆవిష్కరించారు. శుక్రవారం రాత్రి ఐటీడీఏ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. ప్రభుత్వ విభాగాల్లో డ్రైవర్ల సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. సంఘం సభ్యుల ఐకమత్యం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డ్రైవర్ల సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షులు రాఘవులు, కోశాధికారి జానయ్య, డివిజన్ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. వారితో పాటు సంఘం సభ్యులు రమేష్, జూమ్ లాల్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# చైన్ స్నాచింగ్ ఘటనల్లో ఇద్దరు నిందితుల అరెస్ట్

**మంథని, జనవరి 23 (డిడి 9 వార్త):**

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరిగిన చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రామగిరి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిందితుల వివరాలను వెల్లడించారు కామ్రే ప్రణయ్ (30), జె.డి నగర్ గ్రామం, కమాన్‌పూర్ మండలం - బైక్ మెకానిక్షేక్ షఫీయుద్దీన్, జె.డి నగర్, కన్నాల మండలం వీరిద్దరిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు వీరి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరించారు. బంగారు పుస్తెల తాడు - 21.30 గ్రాములు,బంగారు పుస్తెల తాడు - 20.45



గ్రాములు, బజాజ్ డిస్కవర్ బైక్ (TS22 B 0662) బజాజ్ పల్సర్ బైక్, రెండు మొబైల్ ఫోన్లు వివరాల్లోకి వెళితే, జె.డి నగర్ గ్రామానికి చెందిన కామ్రే ప్రణయ్, అతని స్నేహితుడు షేక్ షఫీయుద్దీన్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా కలిసి చైన్ స్నాచింగ్‌కు పాల్పడినట్లు విచారణలో ఒప్పుకున్నారని డీసీపీ తెలిపారు. ఈనెల 3న కమాన్పూర్, రామగిరి మండలాల్లో ముసలి మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌కు ప్రణాళిక రూపొందించారు. 4న తెల్లవారుజామున లద్నాపూర్ గ్రామం OCPII రోడ్డుపక్కన రేకుల షెడ్డులో నిద్రిస్తున్న ముసలామెపై దాడి చేసి బంగారు పుస్తెల తాడును తెంపుకుని పరారయ్యారు. ఆ బంగారాన్ని ప్రణయ్ ఇంట్లో దాచినట్లు తెలిపారు. 11న సెంటినరీ కాలనీలో వీరాంజనేయ స్వామి గుడి సమీపంలో బైక్‌పై వెళ్తున్న మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడును తెంపుకుని గోదావరిఖని వైపు పారిపోయారు. ఆ బంగారాన్ని షేక్ షఫీయుద్దీన్ ఇంట్లో దాచారు. 8న నెంబర్ లేని బజాజ్ పల్సర్ బైక్‌పై బేగంపేట గ్రామంలో మరో ముసలామె మెడలోని బంగారు నాన్ పట్టిని తెంపేందుకు ప్రయత్నించగా ప్రజలు రావడంతో అక్కడి నుంచి పరారయ్యారు. శుక్రవారం ఇద్దరూ కలిసి చోరీ చేసిన బంగారాన్ని మహారాష్ట్రలో అమ్మేందుకు కాలేశ్వరం వైపు వెళ్తుండగా సెంటినరీ కాలనీ వద్ద రామగిరి పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన రామగిరి ఎస్ఐలు టి. శ్రీనివాస్, దివ్య, ముత్తరం ఎస్ఐ రవి కుమార్, సిబ్బంది బి. రాజ్ కుమార్, జి. ఓదెలు, డి. రమేష్‌లను డీసీపీ అభినందించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్–టీచర్ సమావేశం

**మంథని, జనవరి 23 (డిడి 9 వార్త):**

ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్ -టీచర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ జీ ఎల్ఎన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని, పిల్లలపై నిరంతరం శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సమావేశంలో




తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ఈ మెగా పేరెంట్ -టీచర్ సమావేశాన్ని నిర్వహించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డి. రాజేశం, శివదాస్, ఎన్. పూర్ణచందర్, ఎం. వెంకట కృష్ణారెడ్డి, ఎన్. అంగమూర్తి, కె. రుక్మిణి, ఎన్. గిరీశ్, ఇ. శ్రీనివాస్, పి. జయ, ఐ. బర్సిలాల్, డా. జి. చంద్రమౌళి, పి. సంపత్, జె. అశోక్, బి. రాజనర్సి తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘అరైవ్ అలైవ్’ కేవలం కార్యక్రమం కాదు...ప్రాణ రక్షణ ఉద్యమం

- **ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**
- **హెల్మెట్, లైసెన్స్ తప్పనిసరి – యువత అతివేగానికి దూరంగా ఉండాలి - ఎంబీఐ సంఘం వెంకట పుల్లయ్య**
- **అతివేగం, మద్యం, మత్తుపదార్థాలకు చెక్ పెట్టాలి - ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతిరావు , పట్టణ ఎస్సై సతీష్**
- **భద్రాచలం ఇండస్ట్రియల్ ఏరియాలో అవగాహన కార్యక్రమం**

**భద్రాచలం , జనవరి 23 ( డిడి9 వార్త )**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమం కేవలం ఒక అవగాహన కార్యక్రమం మాత్రమే కాదు, ఇది ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్యమం అని ఎమ్మెల్యే వెంకటరావు అన్నారు. పట్టణంలోని స్థానిక ఇండస్ట్రియల్ ఏరియాలో ఇండస్ట్రియల్ యూనియన్




ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావుతో పాటు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట పుల్లయ, ట్రాఫిక్ ఎస్సై తిరుపతి, టౌన్ ఎస్సై సతీష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు. ముఖ్యంగా యువత అతివేగానికి దూరంగా ఉండాలని, రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది కేవలం డ్రైవర్‌కే కాదు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుందని హెచ్చరించారు. అదే విధంగా యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి సరఫరా లేదా వినియోగంపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి పేర్లు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

అలాగే వాట్సాప్ గ్రూప్‌లలో ఎలాంటి సమాచారం ఫార్వర్డ్ చేసే ముందు దాని నిజానిజాలు పరిశీలించుకోవాలని సూచించారు. తప్పుడు సమాచారంతో సమాజంలో అపోహలు, ఉద్రిక్తతలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు బొంబోతుల రాజీవ్, ఇలమల అశోక్, తాటి ఉదయ్‌తో పాటు ఇండస్ట్రియల్ యూనియన్ సభ్యులు, ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**మంథని, జనవరి 23 (డిడి 9 వార్త):**

రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు పూర్తిస్థాయి కాంట్రాక్టు ప్రాతిపదికన అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రామగిరి మండల విద్యాధికారి తెలిపారు.

ఈ పోస్టుకు OC కులానికి చెందిన మహిళా అభ్యర్థులు అర్హులు కాగా, దరఖాస్తులను 24012026 నుండి 28012026 వరకు KGBV రామగిరి కార్యాలయంలో స్వీకరించనున్నారు. ఎంపికైన అభ్యర్థికి నెలకు రూ.9,750 గౌరవవేతనం (Honorarium) అందజేయబడుతుంది.

మండలంలో నివసిస్తూ 10వ తరగతి ఉత్తీర్ణత పొంది, 18 సంవత్సరాలు నిండిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

దరఖాస్తుతో పాటు బయోడేటా, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, 10వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్, స్టడీ అండ్ కండక్ట్ సర్టిఫికెట్, అలాగే గతంలో ఏదైనా పెద్ద సమూహంలో వంట చేసిన అనుభవానికి సంబంధించిన సర్టిఫికెట్లు జత చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

దరఖాస్తులను KGBV రామగిరి స్పెషల్ ఆఫీసర్‌కు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు.



# ఉపాధ్యాయ వృత్తిలో వీసం బుచ్చయ్య సేవలు...!!

- **బాలుర ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ వీసం బుచ్చయ్య పదవీ విరమణ సన్మానోత్సవం**
- **పాఠశాలలో ఘనంగా జరిగినది,,,**
- **ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ హజరై,,,**
- **బుచ్చయ్య ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానిం చారు,,**

**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త జనవరి 23**

వీసం బుచ్చయ్య ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గాపనిచేసి సేవలందించారన్నారు,కాంగ్రెసు పార్టీ ములుగు జిల్లానాయకురాలు మాట్లాడుతు సన్మానసభకు హజరైన ప్రముఖులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హజరయ్యరు

ఉపాధ్యాయవృత్తిలోచేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని వారి విద్యార్థులు జీవితాంతం వారికి రుణపడి ఉంటారని వారి జీవితంలో ఉన్నత స్థానంలోస్థిరపడడానికి వారు చేసిన కృషిని ఎప్పుడూ మర్చిపోలేరనీ సన్మాన సభకు విచ్చేసిన వారి శిష్యులు ఉన్నత స్థానంలో స్థిరపడడం చూస్తుంటే చాలా అద్భుతంగా ఉందన్నారు ఇలాంటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయ లోకానికి చాలా ఆదర్శనీయులని ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగులుగా నియమితులైన వారందరూ వారి సేవలను చూసి నేర్చుకోవాలన్నారు ఈ సందర్భంగా సూచించారు.వీసం బుచ్చయ్య తాడ్వాయి మండలంలో పలుగ్రామాలలోని పాఠశాలలో పనిచేసి చేవలందించడం జరిగిందన్నారు ప్రజలు బుచ్చయ్య సారు సేవలను అభినందించారన్నారు వారిశేష జీవితం ఆనందంగా వెళ్లదీయలన్నారు, ప్రజల్లో ఓకరిగా నడచి మంచిపేరు తెచ్చుకోవడం ఎంతొబాగుందన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీ సర్పంచ్ మంకిడి నరసింహస్వామి ,,ఐ కె పి ,,,సి సి సుజాత మరియు రజిత కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో సాగాలి కారేపల్లి కళాశాల ప్రిన్సిపాల్

- ఘనంగా జూనియర్ కళాశాల వార్షికోత్సవం

**డిడి9 వార్త జనవరి23 ఖమ్మం బ్యూరో(కారేపల్లి):**

విద్యార్ధులు ఉన్నత లక్ష్యంగా ముందుకు సాగాలని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి అన్నారు. శుక్రవారం కళాశాల వార్షికోత్సవంను ఉత్సహపూరిత వాతావరణంలో జరిగింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్దంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కఅతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థలదాత నేదునూరి నరేష్, భవన నిర్మాణానికి విరాళ దాత కుమ్మరి కుంట్ల నాగేశ్వరరావు, సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, కారేపల్లి హైస్కూల్ హెచఎం శ్యామ్, లలిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయ పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి

**బోనకల్,జనవరి 23,(డీడీ9 వార్త):**

బోనకల్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులకు సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ కొండ లాంఛనంగా ప్రారంభించారు, గ్రామంలోని పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. గ్రామ పరిధిలో మట్టి పనులు,కాలువల శుభ్రత,రోడ్ల మరమ్మతులు,పారిశుధ్య అభివృద్ధి వంటి పలు పనులను దశలవారీగా అమలు చేయనున్నట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఉపాధి పనుల ద్వారా గ్రామాభివృద్ధితో పాటు నిరుద్యోగ సమస్యకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఉపాధి కూలీలకు సమయానికి వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామని,పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని సర్పంచ్ బానోతు జ్యోతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది,వార్డు సభ్యులు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి దిశగా చేపట్టిన ఈ చర్యపై గ్రామస్థులు సర్పంచ్‌ను అభినందించారు.

# విజయ వంతంగా పూర్తి చేసిన సర్పంచుల శిక్షణ తరగతులు

- ఐదు రోజుల శిక్షణ తరగతులు పూర్తి చేసిన మణుగూరు మండల సర్పంచులు
- జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో శిక్షణా తరగతుల సర్టిఫికెట్స్ అందుకున్న మణుగూరు మండల సర్పంచులు.





**మణుగూరు. జనవరి 23 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సర్పంచుల మొదటి విడత శిక్షణ తరగతులు (19012026) నుండి (23012026) వరకు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మణుగూరు మండలంలోని సర్పంచులు ఈ ఐదు రోజుల శిక్షణ తరగతులు విజయ వంతంగా పూర్తి చేసుకొని జిల్లా అధికారుల యంత్రాంగం చేత సర్పంచుల గుర్తింపు సర్టిఫికేట్స్ పొందడం జరిగింది. ఈ యొక్క శిక్షణ తరగతుల్లో పంచాయితీ రాజ్ 2018 చట్టం ప్రకారం అంశాలు ఏమిటి, నిబద్ధనలు ఏమిటి, నియమాలు ఏమిటి, విధి విధానాలు ఏమిటి, గ్రామ పంచాయితీ పరిపాలన ఏమిటనేది ఎలా ఉంటాయి అనేదాని గురించి ఎంతో చక్కగా శిక్షణలో వివరించారు. గ్రామ పంచాయితీ కి రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులు ఏ విధంగా వస్తాయో.. వాటిని ఎలా గ్రామాభివృద్ధికి ఉపయోగించుకోవాలి అనేవి, నూతన చట్టాలపై అవగాహన కలిపిస్తూ.. సమగ్ర సుపరిపాలన గురించి శిక్షణ లో నేర్పడం జరిగింది. ఈ యొక్క శిక్షణ భాగంలో భోజనాలు, నివాస వసతులు ఎంతో అద్భుతంగా ఏర్పాట్లు చేశారు. సర్పంచులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత జిల్లా అధికారులు.. మండల స్థాయి అధికారులు.. పంచాయితీ సెక్రటరీలు తదితర అధికారులంతా పూర్తి స్థాయిలో విధులు నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో మణుగూరు మండల స్థాయి సర్పంచులు 100 కు 100% హాజరవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల స్థాయి సర్పంచులు కలబోయిన, మాధవరావు, పాల్వంచ రాములు, పూనెం రమేష్, కుంజ శ్రావణ్ కుమార్, జగిడి ప్రసాద్, మడకం క్రిష్ణ, ఏనిక శ్వేత, కొమరం జంపేశ్వరి, కలం కల్పన, పాయం చిట్టమ్మ, చిడెం ఉషారాణి, మడి స్వరూప, కారం పూజిత, శెట్టిపల్లి మాధవి, పాల్గనడం జరిగింది.



పా
లిటీ





# మేము సైతం...

- మునిసిపాలిటీ బరిలోకి దిగనున్న మాజీ ఎంపీపీ
- ఎంపీపీ పదవీకాలంలో చేసిన సేవలు, ప్రజల్లో గుర్తింపు
- తెలంగాణ ఉద్యమం, ములుగు జిల్లా సాధనలో వారు కీలకం
- గండ్రకోట సుధీర్ సేవా ట్రస్ట్ పేరుతో సామాజిక కార్యక్రమాలు
- ములుగు జిల్లా కేంద్రంలో 7 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
- ములుగు మండలంలో రోడ్లు, సైడ్ డ్రైన్లు, త్రాగునీటి సమస్యల పరిష్కారం
- టిఆర్ఎస్ పార్టీ తమకే టికెట్ కేటాయిస్తుందని ధీమా...
- టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుదీర్ యాదవ్





**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ములుగు మున్సిపాలిటీ పై అటు టిఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ పార్టీలు దృష్టిపెట్టాయి. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీని ఎలాగైనా కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ బిఆర్ఎస్ ల జిల్లా పార్టీ అగ్రనాయకత్వం ఉన్నట్లు తెలుస్తుంది. టిఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకులు, ములుగు మాజీ ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి సుదీర్ యాదవ్ మునిసిపల్ చైర్మన్ టికెట్ ఆశిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీలో తాము చేసిన సేవలు, ఎంపీపీగా ఐదేళ్ల కాలం ములుగు ప్రజలకు అందించిన సేవలు తాను గెలిచేందుకు దోహదపడతాయని వారు తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో వారు కీలకంగా వ్యవహరించడంతోపాటు రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత జిల్లాలో పార్టీ పటిష్టతకు పాటుపడ్డారు. అప్పట్లో జిల్లాలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు గెలిపించుకునేందుకు అగ్ర నాయకత్వానికి చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీని ముందుకు నడిపించారు. ఈ నేపథ్యంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎలక్షన్లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో టిఆర్ఎస్ పార్టీ నుండి వారు బలంగా టికెట్ ఆశిస్తున్నట్లుగా తెలుస్తుంది. తాను చేసిన అభివృద్ధి పనులే తమకు ప్రజల్లో గుర్తింపు ఉందని, ఒక ములుగు జిల్లా కేంద్రంలోనే రూపాయలు ఏడు కోట్లతో సీసీ రోడ్లు ఏర్పాటు చేశామని, పార్టీ అధిష్టానం తమకు టికెట్ ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుదీర్ యాదవ్ డిడి 9 వార్తకు తెలిపారు. ములుగు మండలంలోని కాశీందేవి పేట పంచాయత్కులపల్లి, పెగడపల్లి, మల్లంపల్లి రామచంద్రాపూర్ మమ్మద్ గౌస్ పల్లి, జాకారం అబ్బాపూర్ తదితర గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్య తీర్చేందుకు కృషి చేశామని వారన్నారు. అలాగే కొన్ని గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలు, అంగన్వాడీ భవనాలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ములుగు మండల ప్రజల్లో తమకు ఎంతో గుర్తింపు ఉందని ప్రస్తుతం ములుగు మున్సిపాలిటీ పరిధిలో తమ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారని తమకు టిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ కేటాయిస్తే గెలిచి చూపిస్తామని వారన్నారు.

**గండ్రకోట సుధీర్ సేవా ట్రస్ట్**

టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుదీర్ యాదవ్ ట్రస్టు పేరున జిల్లాలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం, ప్ర మాదవశాత్తు ఎవరైనా చనిపోతే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం, కుటుంబానికి మనోధైర్యాన్ని అందించి మద్దతుగా నిలబడడంతో పాటు నిరుపేదలకు ఆర్థిక చేతనందించి ఆదుకున్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహనకు నాంది

- మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ --- 2026
- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పాయం..





**మణుగూరు. జనవరి 23 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ మార్గదర్శకత్వంలో మణుగూరు పోలీస్ వారి ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ - 2026 కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని కిన్నెర కళ్యాణమండపం నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించటం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలని, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని స్పష్టంగా సూచించారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు, వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో... డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ నాగ బాబు, ఎస్ఐ నాగేష్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యమాలకు దిశానిర్ధేశం చేయున్న మహాసభలు

**డిడి9 వార్త జనవరి23 ఖమ్మం బ్యూరో(-కారేపల్లి):**

ఐద్వా జాతీయ మహాసభలు దేశంలో మహిళ ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నాయని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. ఈనెల25 నుండి 28 తేదివరకు హైదారాబాద్‌లో జరుగు ఐద్వా జాతీయ మహాసభలు పురస్కరించుకోని కారేపల్లిలో ఐద్వా జాతీయ మహాసభలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ మహిళలకు స్వేఛ్చా సమానత్వం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు. మహిళలు అన్నింటిలో ముందున్నా ఇంతా ఆర్థిక, రాజకీయ సాంఘీక సమానత్వంలో రాలేదన్నారు. ఆశాస్త్రీయ భావాలతో మహిళలను వంటింటికే పరిమితం చేసే పాలకుల విధానాలపై చైతన్యం కావాలన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలపై సంఘటీతంగా పోరాడుదామన్నారు. ఈనె□ 25న హైదరాబాద్‌లో జరుగు ఐద్వా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.




## కాళేశ్వరం లో జడ్జ్ ల పూజలు

**మహాదేవపూర్ జనవరి 23 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రం కాళేశ్వర లో భూపాలపల్లి జిల్లా జడ్జి సి.హెచ్ రమేష్ బాబు, ములుగు జిల్లా జడ్జి సూర్య చంద్రకళ, సీనియర్ సివిల్ జడ్జి కన్యలాల్ శుక్రవారం నాడు పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రధాన ఆలయంలో స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

# సమాజ సేవ లక్ష్యంగా దూకుడు..!

- మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి పానేం లలిత సిద్ధం



**వైరా, జనవరి 23(డిడి9 వార్త ):**

సమాజ సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పానేం భాస్కర్ రావు ఆయన సతీమణి పానేం లలిత రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. కాంగ్రెస్ పెద్దల ఆశీర్వాదంతో, మిన్నంటిన ఆత్మవిశ్వాసంతో నాలుగో వార్డులో ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో సిద్ధమవుతున్నారు. ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు, మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఆశీర్వాదంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పానేం లలిత భాస్కర్ రావు, కష్టకాలంలో పార్టీ కోసం నిరంతరం పనిచేసిన నాయకులుగా గుర్తింపు పొందారు. వారు నాలుగో వార్డులో ప్రజల మధ్య తిరుగుతూ, వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తీరును చూసి వార్డు ప్రజలతో పాటు పలువురు ఫిదా అవుతున్నారు. ఇటువంటి నాయకులకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలనే చర్చ వార్డులో జోరుగా నడుస్తోంది. గత 30 సంవత్సరాలుగా రాజకీయ ఆరంగ్రేటం చేసి, ప్రజల మధ్యే ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న పానేం లలిత,భాస్కర్ రావు, ఎస్సీ మహిళా రిజర్వేషన్ నేపథ్యంలో తన భార్య పానేం లలితను పోటీలో నిలపడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన సన్నిహిత వర్గాల ద్వారా సమాచారం. “ఇప్పటివరకు ఎంతోమందిని ఆదరించి, ఓట్లు వేసి నాయకుల్ని గెలిపించాం. ఈ ఒక్కసారి మా వార్డు నుంచి సామాజిక స్పృహ కలిగిన నాయకుడికి అవకాశం ఇవ్వాలి” అని నాలుగో వార్డు ప్రజల్లో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పెద్దలు ఆశీర్వదిస్తే, ప్రజల అభిమానం ఆశీర్వాదంతో ప్రజాసేవ చేసుకునే అవకాశం ఇవ్వాలని పానేం లలిత భాస్కర్ రావు కోరుతున్నారు.



## సుభాష్ చంద్రబోస్ బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి

- జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన యువత

**బోనకల్,జనవరి23,(డీడీ9 వార్త):**

స్వాతంత్ర సమరయోధుడు,ఆజాద్ హిందూ ఫౌజ్ వ్యవస్థాపకుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 జన్మదిన వేడుకలు మండలంలోని రైల్వే గేటు సమీపంలో ని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద యువత ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కేక్ కటింగ్ చేసి మిఠాయి లు పంచారు.రావినూతల గ్రామం మాజీ సర్పంచ్ వజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంలో పలువురు మాట్లాడుతూ మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను"అన్న నేతాజీ పిలుపును గుర్తు చేస్తూ, నేటి యువత దేశాభివృద్ధిలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.నేతాజీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్,విక్కీరాజా,అనిల్ మున్నా,సాయి

వినయ్, పార్థు, సిద్దు,తిరుపతిరావు,ఆర్టీఫ్, పున్నయ్య, భాను, వెంకటేష్, వెంకటేశ్వర్లు, అన్నమయ్య, చరణ్ రాము పాల్గొన్నారు





## మేడారం మెస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్, రామ్నాథ్ కేకాన్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మేడారంలో గత 15 రోజులుగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నటువంటి అధికారులు మరియు సిబ్బందిని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ గారు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ బందోబస్తు కోసం వచ్చేటువంటి పోలీసులకు మంచి వసతి, భోజనం సదుపాయాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు. అలా చేయగలిగినప్పుడే అధికారులు మరియు సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత 15 రోజులుగా మేడారం జాతర బందోబస్తు విధుల కోసం వచ్చినటువంటి అధికారులు మరియు సిబ్బందికి మంచి భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినటువంటి అధికారులు మరియు సిబ్బందిని ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ బట్, ఐపీఎస్, ములుగు డీఎస్పీ రవీందర్, పస్ర సిఐ దయాకర్, మేడారం ఎస్ హెచ్ ఓ కమలాకర్ పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గురికి రక్తదానంతో ప్రాణదానం

- 45 కిలోమీటర్ల దూరం నుండి వచ్చి అరుదైన 'ఏబీ నెగటివ్' రక్తం అందజేత
- ఆపన్నహస్తం అందించిన మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్
- రక్తదానం ప్రాణదానంతో సమానం: ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ





**భద్రాచలం, జనవరి 23 ( డిడి9 వార్త )**

ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ భద్రాచలం పట్టణానికి చెందిన యువకులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఏకంగా ముగ్గురు ప్రాణాలు కాపాడేందుకు ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఇందులో 45 కిలోమీటర్ల దూరం నుంచి ప్రయాణించి వచ్చి అరుదైన గ్రూపు రక్తాన్ని అందించడం విశేషం.

**అరుదైన రక్తంతో ప్రాణం కాపాడిన శశి**

భద్రాచలం పట్టణానికి చెందిన సుగుణ (65) అనే వృద్ధురాలు గుండె సంబంధిత సమస్యతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు రక్తహీనత ఉండటంతో అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. అయితే ఆమెది అరుదైన 'ఏబీ నెగటివ్' (AB ve) గ్రూపు కావడంతో ఎక్కడా రక్తం లభించలేదు. ఈ విషయం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి వెళ్లగా, వారు భద్రాద్రి బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు చందు సహకారంతో శశి అనే యువకుడిని సంప్రదించారు. స్పందించిన శశి.. ఏకంగా 45 కిలోమీటర్ల దూరం నుండి ప్రయాణించి వచ్చి రక్తాన్ని అందజేసి బాధితురాలిని ఆదుకున్నారు.

**మరో ఇద్దరికి అండగా విజయ్, వెంకట్**

సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న రమ్య అనే మహిళకు 'ఓ పాజిటివ్' రక్తం అవసరం కాగా, ట్రస్ట్ సభ్యుడు విజయ్ రక్తదానం చేశారు. అలాగే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన మాడివి గంగి అనే మహిళ రక్తహీనతతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఆమెకు సహాయకులు ఎవరూ లేకపోవడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ మదర్ థెరిస్సా ట్రస్ట్‌ను కోరారు. వెంటనే స్పందించిన ట్రస్ట్ సభ్యుడు వెంకట్ 'ఏ పాజిటివ్' రక్తాన్ని దానం చేసి పెద్దమనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ.. సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన రక్తదాతలను, ట్రస్ట్ సభ్యులను అభినందించారు. "రక్తదానం ప్రాణదానంతో సమానం. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలి" అని ఆయన పిలుపునిచ్చారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వాజేడు, జనవరి 23 (డిడి9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చిన్న గొల్లగూడెం గ్రామానికి చెందిన తాడూరి రంజిత, కృష్ణాపురం గ్రామానికి చెందిన మడే బతుకమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా నష్టపోయారు.

వారు తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, మడే బతుకమ్మకు రూ.23,000లు, తాడూరి రంజితకు రూ.14,000ల విలువైన చెక్కులు మంజూరయ్యాయి. ఈ చెక్కులను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ శుక్రవారం బాధితులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్య కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన వారు ఆసుపత్రి బిల్లులతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి బాధితుడికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కె. ఖాజావలి, రాణి మేకల రాంబాబు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో సందడి చేసిన 'బజాజ్ పల్సర్' ఎక్స్‌పో

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, జనవరి 23 (డిడి9 వార్త)**

భద్రాచలం పట్టణంలోని మార్కెట్ కమిటీ ప్రాంగణం వేదికగా 'సాయి అంజన బజాజ్' షోరూం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'పల్సర్ డేర్ ఫాస్ట్ ఎక్స్‌పో' శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి, కేక్ కట్ చేయడం ద్వారా ఎక్స్‌పోను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూంలో అందుబాటులో ఉన్న వివిధ రకాల కొత్త మోడల్ బైకులను ఆయన పరిశీలించారు. అనంతరం సాయి అంజన బజాజ్ షోరూం మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

**యువతను ఆకట్టుకున్న మోటార్ షో:**

బజాజ్ సంస్థ ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన సరికొత్త పల్సర్ మోడళ్లను ప్రదర్శనకు ఉంచడంతో స్థానిక యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. వాహనాల ఫీచర్లు, టెక్నాలజీ గురించి ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు షోరూం సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**మహాదేవపూర్ జనవరి 23 ( డిడి 9 వార్త )**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లిలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని సర్పంచ్ సరిత కోరారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ను శుక్రవారం నాడు ఆమె మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి గ్రంథాలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన చైర్మన్ అవసరమైన సామాగ్రి, పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ను చైర్మన్ శాలువాతో ఘనంగా సన్మానించారు.



# ప్రపంచ చరిత్రలో నిలిచిపోయేలా అమ్మవార్ల గద్దెల పునర్నిర్మాణం

- కుటుంబ సమేతంగా అమ్మవార్లను దర్శించుకున్న స్వయం ఫౌండేషన్ చైర్మన్ ఓరుగంటి జ్యోతి - సమ్మి రెడ్డి

**తాడ్వాయి జనవరి 23,(డిడి 9 వార్త ) :-**

మండలంలోని మేడారంలో శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న స్వయం ఫౌండేషన్ చైర్మన్ ఓరుగంటి జ్యోతి సమ్మిరెడ్డి ..... ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారంగా డప్పు చప్పులతో శివసత్తుల నృత్యాలతో ఘనంగా అమ్మవార్ల గద్దెలను చేరుకోవడం జరిగింది. అనంతరం అమ్మవార్లకు ఇష్టమైన పసుపు ,కుంకుమ బంగారం , కొబ్బరికాయలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.....

అనంతరం సమ్మక్క సారలమ్మ ప్రధాన పూజారి సిద్ధబోయిన రానా రమేష్ స్వయం ఫౌండేషన్ చైర్మన్ జ్యోతి సమ్మిరెడ్డికి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు......





# లక్ష రూపాయల విలువైన బ్యాటరీలు మాయం

**వాజేడు, జనవరి 23 (డిడి9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలో 163వ జాతీయ రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులలో భాగంగా ఉపయోగిస్తున్న టిప్పర్లను ప్రతిరోజు మాదిరిగానే రాత్రి వేళ జగన్నాధపురం గ్రామ సమీపంలో నిలిపివేశారు.

గురువారం రాత్రి గుర్తుతెలియని దొంగలు ఐదు టిప్పర్లకు చెందిన మొత్తం 10 బ్యాటరీలను దొంగిలించి పరారయ్యారు. దొంగిలించిన బ్యాటరీల విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని బాధితులు తెలిపారు.

ఈ ఘటనపై సంబంధిత కంపెనీ నిర్వాహకులు వాజేడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ జక్కుల సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో ముఖాముఖి

- జిల్లా అధ్యక్షులు రేగా. కాంతారావు....



**అశ్వారావుపేట, జనవరి 23 ( డిడి 9 వార్త )**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు,మరియు వార్డు కౌన్సలర్ గా పోటీ చేసే అభ్యర్థులకు,అభిమానులకు నమస్కారం రేపు అనగా 24/01/2026 శనివారం రోజు ఉదయం 10 గంటలకు మన అశ్వారావుపేట లోని సత్య సాయి కళ్యాణ మండపం లో మన జిల్లా అధ్యక్షులు రేగా.కాంతారావు నియోజకవర్గ ఇంచార్జి మెచ్చ.నాగేశ్వర రావు,మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర రావు గార్ల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుంది.కావున ఈ కార్యక్రమానికి అశ్వారావుపేట మండల నాయకులు,అశ్వారావుపేట వార్డు బిఆర్ ఎస్ పార్టీ కౌన్సలర్ గా పోటీ చేసే అభ్యర్థులు,కార్యకర్తలు,అభిమానులు తప్పని సరిగా పాల్గొన గలరని మండల పార్టీ అధ్యక్షులు జుజ్జూరి. వెంకన్న బాబు, మరియు అశ్వారావు పేట టౌన్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు. సంపూర్ణ తెలియజేస్తున్నారు.